ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
5
శుక్రవారం 25 జులై 2025




బంగారుకుటుంబాల వారితో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

గిరిజనుల్లో పీ-4 వెలుగులు

◆ పది కుటుంబాలను దత్తత తీసుకున్న కలెక్టర్

చెరుకుపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఇళ్లలో పనులు, పొలాల్లో ఎలుకలు, పాములు పట్టడంతో కడుదుర్భర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్న ఆ గిరిజనుల కుటుంబాల్లో పీ-4 వెలుగులు నింపనున్నది. పేదరిక నిర్మూలన దిశగా పీ-4 పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టగా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సంపన్నులు పేద కుటుంబాలను దత్తత తీసుకుని వారి ఆర్థిక స్థోమతకు సహకరించనున్నారు. ఈ క్రమంలో మండలంలోని బలుసులపాలెం, కామినేనివారిపాలెం గ్రామాలకు చెందిన పది గిరిజన కుటుంబాలకు కలెక్టర్ వెంకటమురళి మార్గదర్శిగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన గురువారం చెరుకుపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పది బంగారు కుటుంబాలతో కలెక్టర్ మాట్లాడారు. దత్తత తీసుకున్న వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పీ-4 పథకంతో తమ స్థితిగతులు మారుతాయని గిరిజన కుటుంబాలు ఆశాభావం వ్యక్తం చేశాయి. తమకు మార్గదర్శిగా ఉన్న కలెక్టర్ సూచనలు పాటించి అభివృద్ధి చెందుతామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ-4 కార్యక్రమం పూర్తిస్థాయిలో అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పది కుటుంబాలకు ఉపాధి జాబ్ కార్డులు మంజూరు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ పది కుటుంబాల మహిళలతో డ్వాక్రా గ్రూప్ ఏర్పాటు చేసి, వారి స్వయం సమృద్ధికి తోడ్పడతామన్నారు. ఈ కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేసి, ఈ నెలాఖరులోపు వారి ఖాతాల్లో నగదు జమ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ మొత్తానికి మార్గదర్శిగా తాను మరో రూ.50 వేలు అందజేస్తానని కలెక్టర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ ప్రణయ్, ఆర్డీవో రామలక్ష్మి, తహసీల్దారు పద్మావతి, ఎంపీడీవో షేక్ మహబూబ్‌సుబాని, ఈవోపీఆర్డీ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

జంట హత్యల నిందితుల కోసం వేట

● హైదరాబాద్, బెంగళూరులకు వెళ్లిన పోలీసులు ● చిలకలూరిపేటలో కారు వదిలి.. గుంటూరు వెళ్లి పరారీ

సంతమాగులూరు, అద్దంకి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సంతమాగులూరు మండలం పాతమాగులూరు సమీపంలో హత్యకు గురైన తండ్రితనయులు వీరాస్వామిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. బెంగళూరులో రియల్ వ్యాపారం చేసుకునే తండ్రి తనయులు పల్నాడు జిల్లా నరసరావుపేటలో కోర్టు వాయిదాకు రాగా కిడ్నాప్ చేసి పాతమాగులూరులో బుధవారం నిందితులు హతమార్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నిందితులను పట్టుకునేందుకు పోలీసు బృందాలు వేట ప్రారంభించాయి. హత్య చేసిన తర్వాత నిందితులు కారులో చిలకలూరిపేట వద్దకు వెళ్లి అక్కడ వాహనాన్ని వదిలి మరో వాహనంలో గుంటూరు రైల్వేస్టేషన్‌కు వెళ్లినట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. అక్కడ నుంచి ఆ సమయంలో స్టేషన్‌లో ఉన్న రైలు ఎక్కి పారిపోయినట్లు అనుమానిస్తున్నారు. ఆ సమయంలో హుబ్లీ వైపు ఒక ట్రైన్, హైదరాబాద్ వైపు మరో ట్రైన్ ఉందని, వీటిలో ఏదో ఒక ట్రైన్ లో నిందితులు వెళ్లి ఉంటారని భావిస్తున్నారు. నిందితుల కదలికలకు సంబంధించి పోలీసులు కొంత సీసీ ఫుటేజ్ సేకరించినట్లు సమాచారం. హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాలలో నిందితుల కోసం గాలించేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలు వెళ్లినట్లు బాపట్ల డీఎస్పీ సీతారామాంజనేయులు తెలిపారు. గతంలో ఫ్యాక్షన్ గొడవలతో హత్యలు, ప్రతీకార హత్యలతో అట్టుడికిన సంతమాగులూరు కొన్నేళ్లుగా కొంత ప్రశాంతంగా ఉంది. ఈ సమయంలో పాతమాగులూరు వద్ద రియల్ వ్యాపారులు హత్యతో ప్రజలు ఉలిక్కిపాటుకు గురయ్యారు.


నిందితులు వినియోగించిన స్కార్పియో

పోస్టుమార్టం పూర్తి... బెంగళూరుకు మృతదేహాలు

హత్యకు గురైన వీరాస్వామిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డిల మృతదేహాలకు గురువారం నరసరావుపేట వైద్యశాలలో పోస్టుమార్టం పూర్తి చేసి బంధువులకు అప్పగించారు. మృతదేహాలను బంధువులు బెంగళూరుకు తీసుకువెళ్లారు.

డ్రోన్లు డౌటే

సొమ్ము చెల్లించినా అందని వైనం

◆ 121 డ్రోన్లకు 48 మాత్రమే పంపిణీ
◆ చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ



వ్యవసాయంలో యాంత్రీకరణ గణనీయంగా పెరుగుతోంది. ఆధునిక సాగును ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెరిగిన కూలి రేట్లు, కూలీల కొరతను అధిగమించేలా.. సాగుదారులకు ఊరట లభించేలా.. స్థానికంగా పలువురు ఉపాధి పొందేలా.. వ్యవసాయ యాంత్రీకరణ జరగాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో విస్తృతంగా అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన డ్రోన్లతో సాగు చేపట్టేలా రైతుల్లో అవగాహన పెంచుతోంది. ఆయా డ్రోన్లను సబ్సిడీపై అందిస్తోంది. అయితే గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో డ్రోన్లను సంఘాలకు అందజేయడంపై వ్యవసాయశాఖ నిర్లక్ష్యం వహిస్తోంది.

జిల్లాల వారీగా డ్రోన్ల పంపిణీ ఇలా..

జిల్లా	లక్ష్యం	పంపిణీ
పల్నాడు	43	14
గుంటూరు	42	21
బాపట్ల	36	13

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

వ్యవసాయ పద్ధతులను ఆధునికీకరించడం.. ఖర్చులను తగ్గించేందుకు ప్రభుత్వం యాంత్రీకరణను వేగవంతం చేస్తోంది. పురుగు మందులు పిచికారితో పాటు ఎరువులు చల్లేందుకు డ్రోన్లు అందుబాటులోకి తీసుకువచ్చి రైతులకు అటు ఖర్చులు, ఇటు కూలీల బాధలు తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎంతోకాలంగా స్థోమత ఉన్న రైతులు పలువురు డ్రోన్లను వినియోగిస్తూ సాగులో లబ్ధి పొందుతున్నారు. అయితే అందరూ వ్యక్తిగతంగా డ్రోన్లను సమకూర్చుకునే పరిస్థితి లేదు. ఈ పరిస్థితుల్లో సబ్సిడీపై అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. డ్రోన్లు వినియోగంపై ఆయా గ్రామాల్లోని రైతు సంఘాల సభ్యులకు శిక్షణ ఇచ్చి తద్వారా కొందరికి ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంది. ఎరువులు, పురుగు మందుల పిచికారిలో డ్రోన్లను విరివిగా వినియోగించాలని ప్రభుత్వం భావిస్తోంది. 80 శాతం సబ్సిడీపై డ్రోన్లు పంపిణీకి ఆదేశాలు జారీ చేసింది. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే 121 డ్రోన్లను (మిగతా 6లో)

ఐదు లారీలకు రూ.12 లక్షలు

మరో 14 గ్రానైట్ లారీల లెక్కతేల్చని అధికారులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

గ్రానైట్ అక్రమ రవాణాపై వాణిజ్య పనులు శాఖ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఎటువంటి బిల్లులు లేకుండా అక్రమంగా రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్న గ్రానైట్ లారీలపై దాడి చేసి తనిఖీలను ముమ్మరం చేసింది. ఈ క్రమంలో ఇటీవల పల్నాడు జిల్లా పరిధిలో 19 లారీలను అధికారులు సీజ్ చేశారు. వీటిలో ఐదు లారీల నుంచి గ్రానైట్ విలువ ఆధారంగా సుమారు రూ.12 లక్షలు జరిమానా వసూలు చేశారు. 14 లారీలకు సంబంధించి ఇంకా వసూలు కాలేదని అధికారులు తెలిపారు. ఆయా లారీలకు సంబంధించి గ్రానైట్ సంస్థలకు నోటీసులు జారీ చేశారు. లారీలో ఎంత విలువైన గ్రానైట్ ఉందో అంతే మొత్తంలో పన్ను చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గ్రానైట్ విలువపై 18 శాతం పన్ను చెల్లిస్తామని రాజకీయ నేతలతో అధికారులపై అక్రమార్కులు ఒత్తిడి తెస్తున్నారు. అయితే గ్రానైట్ విలువ ఆధారంగా పన్ను చెల్లించాల్సిందేనని అధికారులు తేల్చి చెబుతున్నారు. లేకుంటే స్వాధీనం చేసుకున్న గ్రానైట్‌ను వేలం ద్వారా విక్రయిస్తామంటున్నారు.



అరచేతిలో పుర సేవలు!
● సేవా మిత్ర మాదిరి.. పుర మిత్ర మొబైల్ యాప్ ● మొత్తం 150 రకాల సేవలు ● సచివాలయ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ 8

తిలాపాపం తలా ఎంత..?
● రూ.40 కోట్ల భూ అక్రమ రిజిస్ట్రేషన్‌పై పునర్విచారణ ● రంగంలోకి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డీఐజీ ● జిల్లా రిజిస్ట్రార్ ఆధ్వర్యంలో నేటి నుంచి విచారణ

'తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా' చేయూత
● 110 ప్రభుత్వ పాఠశాలలకు రూ. 6 లక్షల లబ్ధి 6

అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్?

ప్రకాశం జిల్లాలో కలిపేందుకు మార్గం సుగమం

అద్దంకి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): అద్దంకి ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానున్నది. ఒంగోలు కేంద్రంగా ఉండే ప్రకాశం జిల్లా పరిధిలోకి అద్దంకి చేర్పు ఖాయంగా భావిస్తున్నారు. జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దుల మార్పులు, చేర్పులు కోసం అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఉన్నత స్థాయిలో తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో ఎట్టి పరిస్థితుల్లో డివిజన్ కేంద్రంగా అద్దంకి మారుతుందని నియోజకవర్గ ప్రజల్లో బలంగా ఉంది.

పేరుకే.. అగ్రి టెస్టింగ్ ల్యాబ్

రెండేళ్లుగా నిరుపయోగంగా కేంద్రం



వేమూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): అగ్రి టెస్టింగ్ ల్యాబ్ అందుబాటులోకి వచ్చినా రైతులకు రెండేళ్లగా సేవలు అందడం లేదు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ కేంద్రంలో టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. దానిని 2023లో ప్రారంభించారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి వ్యవసాయ సంబంధ పరీక్షలకు వెళ్లే అవసరం లేకుండా సమీపంలోనే ఆ సేవలు పొందవచ్చని రైతులు ఆశించారు. అయితే ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చరల్ ల్యాబ్ నిరుపయోగంగా ఉండటంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ల్యాబ్‌లో కేవలం ఫర్టిలైజర్, సీడ్‌కు సంబంధించిన పరీక్షలు మాత్రమే నిర్వహిస్తామని అధికారులు ప్రకటించారు. ఫర్టిలైజర్ పరీక్ష పరికరాలు ఉన్నా రెండేళ్ల నుంచి నీటి సరఫరా లేని కారణంగా సంబంధిత పరీక్షలు చేయడం లేదు. రెండేళ్లలో కేవలం 160 మాత్రమే సీడ్ పరీక్షలు చేశారు. ఈ ప్రాంతానికి సంబంధించిన పరీక్షలు మాత్రం వేరే ప్రాంతంలోని ల్యాబ్‌లకు పంపుతుండటంతో జాప్యం జరుగుతోంది. మట్టి పరీక్షల విషయానికి వస్తే గతంలో లాగానే బాపట్ల, గుంటూరు పరీక్ష కేంద్రాలకు పంపుతున్నారు. ల్యాబ్‌లో తగిన పరికరాలతో పాటు సిబ్బందిని నియామకంపై అధికారులు, ప్రజా ప్రతినిధులు శ్రద్ధ చూపాలని రైతులు కోరుతున్నారు.

జనసురక్ష పథకంతో
ఆర్థిక భద్రత

బాపట్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనసురక్ష పథకం కుటుంబానికి ఆర్థికపరమైన భద్రత ఇస్తుందని ఎల్‌డీఎం శివకృష్ణ తెలిపారు. మండలంలోని బేతపూడి గ్రామంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 నుంచి 70 ఏళ్ల వయస్సు కలిగిన వారికి పీఎమ్ఎస్‌బీవై పథకం రూ.20తో ప్రమాద బీమా అందిస్తుందన్నారు. 18 నుంచి 50 ఏళ్ల వయస్సు కలిగిన వారికి రూ.436కి సహజ మరణం బీమా అందుతుందన్నారు. 18 నుంచి 40 ఏళ్ల వయస్సు కలిగిన వారికి అటల్‌పెన్షన్ యోజన అందుతుందన్నారు. ఈ పథకంలో 60 ఏళ్లు దాటిన తర్వాత పెన్షన్ రూపంలో నగదు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెదుళ్లపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ విజయ్‌సందీప్‌కుమార్, ఉదయం, బీసీ రత్నం, మహేంద్ర, మమత తదితరులు పాల్గొన్నారు.



ఖాతాదారులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎల్‌డీఎం శివకృష్ణ

ఔచిత్యం పాటించే కవిత్వం పాఠకులను
రంజింప చేస్తుంది

రచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ



బాపట్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఔచిత్యం పాటించే కవిత్వం ఏదైన ప్రేక్షకులను, పాఠకులను రంజింప చేస్తుందని సాహితీవేత్త, సినీ గేయ రచయత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ తెలిపారు. మండలంలోని వెదుళ్లపల్లిలో గురువారం జరిగిన వివేకా సర్వీస్ సొసైటీ, ధృతి సాహిత్య సాంస్కృతిక సామాజిక సంస్థ ఆధ్వర్యంలో నెలనెల నందివర్ధనం 103వ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఎలాంటి సాహిత్యానికైనా, ఎంతటి మహతత్వానికైనా, గొప్పకవిత్వానికైనా ఔచిత్యభంగం కలగకూడదన్నారు. సాహిత్యం ప్రజల చెవిని, హృదయాన్ని తాకేవిధంగా మంచి ఎత్తుగడలతో ముందుకు సాగాలన్నారు. శ్రమశక్తి గొప్పతనాన్ని తెలియజేసే కవిత్వం, మానవజీవన సౌందర్యాన్ని, సంబంధాల గొప్పతనాన్ని, ప్రత్యేకతను తెలియజేసే కవిత్వం తన నుంచి వచ్చాయన్నారు. సినీగేయ సాహిత్యం అనే శీర్షికతో నెలనెల నందివర్ధనం కార్యక్రమాల ప్రసంగ పాఠాల సంచికను డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివేకాసర్వీస్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌వి. నాగరాజు, అంబటి మురళికృష్ణ, ధృతి అధ్యక్షుడు కళ్లం హరినాధరెడ్డి, కార్యదర్శి చాపల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యానికి వెళ్తుండగా.. ప్రమాదం

● అదుపు తప్పి పల్టీ కొట్టిన కారు
● ఐదుగురికి తీవ్రగాయాలు
● జీఎంసీ ఉద్యోగి భార్య, ద్విచక్ర వాహనదారుడి పరిస్థితి విషమం


చెక్కవాగు వద్ద పల్టీ కొట్టిన కారు


ఆటోలో క్షతగాత్రులు లక్ష్మి, మల్లికార్జున్, సంఘవిని వైద్యశాలకు తరలిస్తున్న స్థానికులు

వినుకొండటౌన్, జూలై 24(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తూ కారు అదుపు తప్పి పల్టీ కొట్టడంతో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని నాగిరెడ్డిపల్లి సమీపంలో వినుకొండ - కర్నూలు జాతీయ రహదారిపై గల చెక్కవాగు వద్ద గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న నల్గొండ జయరామ్ కుటుంబ సమేతంగా ప్రకాశం జిల్లా గజ్జలకొండలోని బంధువుల శుభకార్యానికి హాజరయ్యేందుకు ప్రయాణిస్తుండగా కారు అదుపు తప్పి చెక్క వాగు బ్రిడ్జిపై గోడలకు ఢీకొట్టింది. దీంతో కారు పల్టీ కొట్టింది. ఈ నేపథ్యంలో వినుకొండ నుంచి వితంరాజుపల్లి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం కారును ఢీకొనడంతో వాహనదారుడు తలతోటి మల్లికార్జున్‌కు, అలాగే కారులో ఉన్న జయరామ్ భార్య లక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఘటనా స్థలంలో పడి ఉన్న క్షతగాత్రులను స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించినప్పటికీ ..అందుబాటులోకి రాకపోవడంతో.. ఆటో సాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు గుంటూరులోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ఇదే ప్రమాదంలో జయరామ్, అతని కుమార్తెలు సంఘవి, జాహ్నవిలకు కూడా గాయాలయ్యాయి. వీరిని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అనంతరం ప్రైవేటు అంబులెన్స్‌లో గుంటూరుకు తరలించారు. ప్రమాదం సమయంలో కారులోని ఎయిర్ బ్యాగ్‌లు ఓపెన్ కావడంతో పెను ప్రమాదం తప్పింది. గాయపడిన లక్ష్మి, ద్విచక్ర వాహనదారుడు మల్లికార్జున్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

అందుబాటులో లేని 108 అంబులెన్స్

ప్రమాదం నేపథ్యంలో స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించినప్పటికీ కనీసం స్పందించిన దాఖలాలు లేవు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో జనం పెద్ద సంఖ్యలో గుమికూడటంతో జయరామ్ పెద్దకుమార్తె సంఘవి మెడలోని విలువైన బంగారు ఆభరణాలను దొంగలు దోచుకున్నట్లు సంఘవి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షమీర్‌బాషా తెలిపారు.

పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలి

● మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదు


జాషువా విగ్రహానికి నివాళులర్పిస్తున్న డొక్కా మాణిక్య వరప్రసాదు, లక్ష్మణరెడ్డి తదితరులు

గుంటూరు(తూర్పు), జూలై 24(ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని ప్రభుత్వానికి మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదు విజ్ఞప్తి చేశారు. గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా నగరంపాలెంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ జాషువా అపారమైన జ్ఞానంతో కుల ఆధారిత వివక్ష కారణంతో ఎదుర్కొన్న పోరాటాల నుంచి కవిత్వాన్ని రచించారన్నారు. తన కుమార్తె హేమలతను నాస్తిక ఉద్యమ నేత గోరా కుమారులు లవణంకు ఇచ్చి వివాహం చేశారని గుర్తుచేశారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ.. తన జీవితాంతం అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు గుర్రం జాషువా అని కొనియాడారు. కావలి బాలస్వామి, అత్తోట జోసెఫ్ కుమార్, కాకుమాను పున్నారావు, ఏపీపీ సుకుమార్, కుక్కమూడి భగవాన్‌దాస్ పాల్గొన్నారు. అలాగే నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా సాహిత్యాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు అన్నారు. బ్రాడిపేటలోని గుఱ్ఱం జాషువా విజ్ఞాన కేంద్రంలో జాషువా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ ఈమని అప్పారావు, కాకుమాను నాగేశ్వరరావు, బైరగాని శ్రీనివాసరావు, వై.కృష్ణకాంత్ పాల్గొన్నారు.

'తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా' చేయూత

● 110 ప్రభుత్వ పాఠశాలలకు రూ. 6 లక్షల లబ్ధి



ప్లేట్లు, నోట్ పుస్తకాలు హెడ్మాస్టర్లకు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

చిలకలూరిపేట, జూలై 24 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా సభ్యులు భారీగా సహాయం అందించారు. 110 పాఠశాలలకు చెందిన 4,800 మంది విద్యార్థులకు రూ.3.63 లక్షల విలువ చేసే భోజన ప్లేట్లు, రూ. 2.50 లక్షల విలువ చేసే నోట్ పుస్తకాలు గురువారం స్థానిక ఎంఈవో ఎ.శ్రీనివాసరావు ద్వారా ఆయా పాఠశాలల హెడ్మాస్టర్లకు అందజేశారు. కోమటినేనివారిపాలెం జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఘంటసాల కరిముల్లా అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉన్న సొసైటీ బాధ్యులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపి ఈ సహాయం అన్ని పాఠశాలలకు అందేలా చూశారు.

ఉచిత వెబ్ డెవలపర్ కోర్సులు

పిట్టలవానిపాలెం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖాజీపాలెం కేవీఆర్‌కేవీఆర్ అండ్ ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ హబ్ సెంటర్ నందు వెబ్ డెవలపర్ కోర్సుల్లో నిరుద్యోగ యువతకు మూడు నెలలు పాటు ఉచితంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.ప్రణయ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ, విద్యనభ్యసించిన యువతకు జిల్లాలోని వనరులు డిమాండ్ ఆధారంగా కంప్యూటర్ కోర్సును అందిస్తున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శివప్రసాద్ తెలిపారు. 18 నుంచి 35 ఏళ్ల లలోపు వారు ఈ నెల 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈశిక్షణ పూర్తి చేసుకున్నవారికి కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు సర్టిఫికెట్‌లు అందజేస్తాయని స్కిల్‌హబ్ ఇన్‌చార్జి బి.హరీష్‌బాబు తెలిపారు. ఇతర వివరాలకు 96406 95229 నంబర్‌కు సంప్రదించాలని వారు తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగియువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.75 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

పులిచింతల ప్రాజెక్టులో గురువారం 16.05 టీఎంసీల నీటి నిల్వ ఉన్నటు ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 600 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. లీకుల ద్వారా 400 క్యూసెక్కులు దిగువకు విడుదల అవుతోంది.

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

డ్రోన్లు డౌటే

(5వ పేజీ తరువాయి)

పంపిణీ చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించింది. ప్రభుత్వ లక్ష్యం ఘనంగా ఉన్న ఆచరణలో సాధ్యం కావడం లేదు. నిర్ణయించిన వాటా ధనం చెల్లించి నెలలు గడుస్తున్నా సంఘాలకు డ్రోన్ల సరఫరా చేయలేదు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో రైతులకు అందించడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది. రైతు సంఘాలు 89 డ్రోన్లకు వాటా ధనం కూడా చెల్లించాయి. అయితే ఇప్పటికి 48 డ్రోన్లను మాత్రమే పంపిణీ చేశారు. ప్రస్తుతం సాగు పనులు విరివిరిగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో డ్రోన్లు పంపిణీపై రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో డ్రోన్లు అందుబాటులోకి వస్తాయన్న నమ్మకం రైతుల్లో సన్నగిల్లుతోంది. డ్రోన్ల పంపిణీలో జాప్యం జరుగుతున్నా చర్యలు లేవు. డ్రోన్లు కోసం వాటా ధనం చెల్లించిన సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సీజన్ పూర్తయ్యాక డ్రోన్లు ఇచ్చి ప్రయోజనం ఉండదంటున్నారు.



● కృష్ణమ్మ పరవళ్లు

అమరావతి, జులై 24(ఆంధ్రజ్యోతి): ఎగువ వరద నీటితో కృష్ణానది నిండుదనం సంతరించుకుంది. కొన్ని నెలలుగా నీరు లేక ఎండుముఖంగా పట్టిన నది.. అమరేశ్వరం ఆలయం వద్ద ఇలా పరవళ్లు తొక్కుతోంది. నదీ తీరం వెంబడి వాగుల వరద నీరు, కృష్ణా జిల్లా మునేరు ప్రవాహంతో ఉధృతి పెరిగే అవకాశం ఉంది.

రేపటి నుంచి జోయాలుక్కాస్ షోరూంలో..

బ్రిలియెన్స్ డైమండ్ జ్యూయలరీ షో

గుంటూరు, జూలై 24(ఆంధ్రజ్యోతి): నగరంలోని జోయాలుక్కాస్ షోరూంలో ఈ నెల 26వ తేదీ నుంచి బ్రిలియన్స్ డైమండ్ జ్యూయలరీ షో ప్రదర్శన నిర్వహించనున్నట్లు సంస్థ ఛైర్మన్ డాక్టర్ జాయ్ ఆలుక్కాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాహసవంతమైన బ్రైడల్ రూపకల్పనల నుంచి తప్పనిసరిగా ఉండాల్సిన సమకాలీన ఆభరణాల వరకు, షోలో ఉన్న ప్రతి ఆభరణం ఏదైనా ఒక ప్రత్యేకమైనది అందించటానికి రూపొందించబడిందన్నారు. ఈ పరిమితి ఎడిషన్ డిజైన్‌లు కేవలం ఎగ్జిబిషన్ ఉన్న సమయంలోనే లభిస్తాయన్నారు. ఆధునికత, స్టైల్‌ని సూచించే కలెక్షన్ ను సృష్టించటంతో పాటు అందం, భావోద్వేగం, వ్యక్తిత్వాలను ప్రదర్శిస్తుందన్నారు. ప్రదర్శనలో రూ. లక్ష విలువ చేసే ప్రతి డైమండ్ జ్యూయలరీ కొనుగోలుతో ఉచితంగా ఒక గ్రాము గోల్డ్ కాయిన్‌ను అందించనున్నట్లు తెలిపారు. 26వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు మాత్రమే ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశం కోల్పోవద్దని పేర్కొన్నారు.

ఏటా విత్తన బంతుల పండుగ

● రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు అంకారావు


విత్తన బంతులు చల్లుతున్న సలహాదారు అంకారావు

కారంపూడి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తొలకరి జల్లుల సమయం మొదలుకొని సెప్టెంబరు చివరి వరకు నాలుగు నెలల పాటు ఏటఆ విత్తన బంతుల పండుగ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (వనాల అభివృద్ధి, అడువుల పెంపకం) పర్యావరణ వేత్త కొమెర అంకారావు పేర్కొన్నారు. గురువారం వినుకొండ రోడ్డులోని మంత్రాలమ్మ కనుమ ప్రాంతంలో ఆయన విత్తన బంతులు చల్లారు. ఈ సందర్భంగా అంకారావు మాట్లాడుతూ మేలో రకరకాల విత్తనాలు సేకరించి జూన్ మొదటి వారంలో విత్తన బంతులు తయారు చేసి అడువులు, ఎత్తయిన కొండలు, గుట్టలు, కుంటలు, మైదాన ప్రాంతాలు, ఊరు చివరి ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా.. మడ అడవుల అభివృద్ధి కోసం తీరప్రాంతాల్లో ఈ విత్తన బంతులు చల్లాల్సి ఉంటుందన్నారు. కోతులు, పక్షులు, వన్యప్రాణుల ఆహారం కోసం పండ్లు, దుంపలు, తీగ జాతి విత్తనాలు సేకరించి విత్తన బంతులు తయారు చేసి చల్లాలని సూచించారు. ప్రతి సంవత్సరం కోటి విత్తనాలు, విత్తన బంతుల పేరుతో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. ఈ సంవత్సరం ప్రారంభించామన్నారు. ఒకప్పుడు అడవులలో అరుదైన ఆకుకూరలు, ఔషధ వృక్షాలు ఉండేవని, అవి నేడు బెట్టకు గురై అంతరించిపోతున్నాయన్నారు. మరలా వాటిని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో అరుదైన విత్తనాలు సేకరణ నిర్వహిస్తున్నామన్నారు. భూమికి విత్తనాన్ని లేదా మొక్కలు ఇవ్వడం లేది ఒక సంప్రదాయమన్నారు. విత్తనాల పండుగ అనేది ప్రతి సంవత్సరం ఒక ఆనవాయితీగా జరగాలన్నారు. వనాలు వృద్ధి అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములమై అడవుల శాతం పెంచుదామని అంకారావు పిలుపునిచ్చారు.

చికిత్స పొందుతూ.. యువకుడు మృతి

శావల్యాపురం,జూలై24 (ఆంధ్రజ్యోతి): గుంటూరు-కర్నూలు జాతీయ రహదారి మార్గంలో శావల్యాపురం మండలం కనమర్లపూడి సమీపంలో బుధవారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టిన ఘటనలో గాయాలపాలై.. గుంటూరు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వినుకొండ పట్టణంలోని కుమ్మరిపాలేనికి చెందిన పలుకూరి సుబ్బయ్య(31) గురువారం మృతి చెందాడు. రోడ్డు ప్రమాదంలో సుబ్బయ్యకు రెండు కాళ్లు విరిగిపోవడంతో పాటు తలకు తీవ్ర గాయాలయ్యాయి. గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సుబ్బయ్య చనిపోయాడు. గుంటూరులోని జీజీహెచ్‌లో మృతదేహానికి పోస్టుమర్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు శావల్యాపురం ఎస్ఐ లేళ్ళ లోకేశ్వరరావు తెలిపారు. మృతుడు సుబ్బయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి


యశోద కుమారి (ఫైల్)

కారుమంచి(శావల్యాపురం)జూలై24(ఆంధ్రజ్యోతి): గుంటూరు-కర్నూలు జాతీయ రహదారిలో శావల్యాపురం మండలం కనమర్లపూడి సమీపంలో ఈ నెల 21న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అదే కుటుంబానికి చెందిన మరో మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచింది. వివరాల్లోకి వెళితే.. శావల్యాపురం మండలం కారుమంచి బీసీ కాలనీకి చెందిన అన్నదమ్ములు ఒత్తుల శ్రీనివాసరావు, వెంకట్రావుల మధ్య స్థల వివాదంలో శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు గాయపడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చికిత్స కోసం ఆటోలో వినుకొండ ప్రభుత్వాసుపత్రికి వెళ్తూ.. మార్గమధ్యంలో కనమర్లపూడి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై నలుగురు మృతి చెందారు. మరో నలుగురు తీవ్రగాయాలపాలై చికిత్స పొందుతున్నారు. వారిలో శ్రీనివాసరావు కుమార్తె యశోద కుమారి(30) పరిస్థితి విషమంగా ఉండడంతో గుంటూరులోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. గుంటూరులోని జీజీహెచ్‌లో మృతదేహానికి పోస్టుమర్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ లోకేశ్వరరావు తెలిపారు. రోజుల వ్యవధిలోనే ఒకే కుటుంబంలో మరో మహిళను కోల్పోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకొన్నాయి. మృతురాలు యశోదకుమారి డిగ్రీ వరకు చదివి కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటోంది.

టిక్కెట్ ప్రయాణంపై అవగాహన కల్పించాలి

● దక్షిణ మధ్య రైల్వే పీసీసీఎం రమేష్


డీఆర్ఎంతో కలిసి సమీక్షిస్తున్న పీసీసీఎం రమేష్

గుంటూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రైళ్లలో ప్రతి ఒక్కరూ టిక్కెట్ కొనుగోలు చేసి ప్రయాణించేలా అవగాహన కల్పించాలని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్(పీసీసీఎం) రమేష్ ఆదేశించారు. గురువారం పట్టాభిపురంలోని రైల్ వికాస్ భవన్‌కు వచ్చిన ఆయన గుంటూరు డీఆర్ఎం సుదేష్ణ సేన్‌తో కలిసి వివిధ విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పీసీసీఎం రమేష్ మాట్లాడుతూ ప్రజారవాణలో రైలు ప్రయాణం ఎంతో చవక అన్నారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు తగిన టిక్కెట్‌లు కొనుగోలు చేసి నిర్దిష్ట బోగీలలో ప్రయాణించాలన్నారు. టీటీఈలు డివిజన్ పరిధిలో టిక్కెట్ తనిఖీలు విస్తృతం చేయాలని సూచించారు. యూటీఎస్, రైల్ వన్ యాప్‌లను వినియోగించి అన్ రిజర్వుడ్ టిక్కెట్‌లు బుకింగ్ చేసుకొనేలా చూడాలన్నారు. అమృత్ రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. గతిశక్తి ప్రాజెక్టులను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. గూడ్స్ షెడ్డు అభివృద్ధి, ప్రయాణికులకు సౌకర్యాలపైనా ఆయన సమీక్ష చేశారు. సీసీఎం కే సాంబశివరావు, మరో సీసీఎం డి.సత్యన్నారాయణ, సీనియర్ డీసీఎం ప్రదీప్‌కుమార్, డీసీఎం కమలాకర్‌బాబు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి

● తహసీల్దార్ షాకీర్ పాషా

కర్లపాలెం, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : రేషన్ షాపు డీలర్‌లు సమయపాలన పాటించాలని తహసీల్దార్ షాకీర్‌పాష అన్నారు. గురువారం కర్లపాలెం తహసీల్దార్ కార్యాలయంలో రేషన్‌డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ షాకీర్‌పాషా మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యాంగులకు, గర్భిణులకు ఇంటివద్దే నిత్యావసర సరుకులు తప్పక పంపిణీ చేయాలని సరకులు ఖచ్చితమైన తూకముతో ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న రేషన్ డీలర్‌లు

రేపల్లె బ్యాంకు కెనాల్‌లో వ్యర్థాల తొలగింపు



కొల్లూరు లాకులో వ్యర్థాలను తొలగిస్తున్న సాగునీటి శాఖ సిబ్బంది

కొల్లూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సాగునీటి అవసరాల కోసం రేపల్లె బ్యాంకు కెనాల్‌కు నీటి విడుదల చేయడంతో వ్యర్థాలు కొట్టుకువచ్చి కొల్లూరు లాకుల వద్ద పేరుకుపోయాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల పంట పొలాలకు సాగునీరు అవసరం లేకపోవడంతో బ్యాంకు కెనాల్‌లో సాగునీరు సరఫరాను తగ్గించి వేశారు. దీంతో ఏఈ రవి బాబు కొల్లూరు లాకుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను గురువారం తమ సిబ్బందితో తొలగింపజేసి సాగునీరు దిగువకు వెళ్లేందుకు అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

పట్టణంలో విస్తృతంగా వాహనాల తనిఖీ



గడియార స్తంభం సెంటర్లో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ విజయ్‌కుమార్

బాపట్ల, జూలై 24(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో గురువారం రాత్రి వాహనాలు తనిఖీ విస్తృతంగా చేపట్టారు. ఎస్‌ఐ విజయ్‌కుమార్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించి ట్రాఫిక్ రూల్స్‌పై వాహనచోదకులకు అవగాహన కల్పించారు. వాహనపత్రాలు తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డంవారిపాలెంలో సుపరిపాలన-తొలిఅడుగు



ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేస్తున్న టీడీపీ నాయకులు

పిట్టలవానిపాలెం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కూటమి ఏడాదిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని మండలంలోని గడ్డంవారిపాలెం గ్రామంలో టీడీపీ మండల నాయకుల ఆధ్వర్యంలో గురువారం గ్రామంలోని ప్రజలకు సుపరిపాలన గురించి తెలిపారు. ఇంటింటికి టీడీపీ నాయకులు వెళ్లి ఏడాదిలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేసి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఖాజీపాలెం గ్రామ టీడీపీ నాయకులు గోకరాజు వర్మరాజు, పెనుమాల డేవిడ్, స్థానిక టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

బదిలీ అయిన సచివాలయ ఉద్యోగులకు సత్కారం



బదిలీపై వెళుతున్న ఉద్యోగులను సత్కరించిన సర్పంచ్ కోటేశ్వరరావు

భట్టిప్రోలు(కొల్లూరు), జూలై 24 (ఆంధ్రజ్యోతి) : బదిలీ అయిన సచివాలయ ఉద్యోగులను సర్పంచ్ ఎం కోటేశ్వరరావు సత్కరించారు. గురువారం మండల పరిధిలోని ఐలవరం సచివాలయాలు 1, 2లో విధులు నిర్వహించి సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర ప్రాంతాలకు వెళుతున్న ఉద్యోగులందరిని సచివాలయంలో సత్కరించారు. సిబ్బంది, ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యాలను అంకితభావంతో పూర్తి చేసి అధికారులతో పాటు గ్రామ ప్రజల మన్ననలు పొందారన్నారు. బదిలీ అయిన ప్రాంతంలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాచర్ల నాగరాజు, ఎం. సుందరరావు, వెంకటేశ్వరరావు, బాలకృష్ణ, వీఆర్వో లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మడఅడవుల దినోత్సవాన్ని జయప్రదంగా నిర్వహించాలి

● కలెక్టర్ జె.వెంకటమురళి



సూర్యలంక తీరంలోని ఆదర్శనగర్‌లో నగర వనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ జె.వెంకటమురళి, రెవెన్యూ, ఫారెస్ట్, పోలీసు అధికారులు

బాపట్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : మడఅడవుల దినోత్సవాన్ని జయప్రదంగా నిర్వహించాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. మడఅడవుల దినోత్సవం నిర్వహణపై, మొక్కలు నాటే ప్రాంతాలను కలెక్టర్ అధికారుల బృందంతో కలిసి గురువారం పరిశీలించారు. సూర్యలంక సముద్రతీరం, ఆదర్శనగర్‌లోని నగరవనాన్ని పరిశీలించి అధికారులకు పలుసూచనలు చేశారు. ఈనెల 26వ తేది శనివారం నిర్వహించే మడ అడువుల దినోత్సవానికి ప్రతిఒక్కరు తరలి రావాలన్నారు. మడ అడువులు వృద్ధి చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా మొక్కలు నాటుతామన్నారు. మడఅడువులు పెరగటం ద్వారా ప్రకృతి విపత్తులు నుంచి తీవ్రమైన నష్టం జరగకుండా అరికట్టగలమన్నారు. వాటి ద్వారా ప్రజలకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. సముద్రజీవరాశుల పెరుగుదలకు మడ అడువులు దోహదపడుతాయన్నారు. కావున ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మడ అడువుల పెంపకాన్ని విరివిగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖాధికారి వినోద్‌కుమార్, డిపివో ప్రభాకర్, డ్వామా పీడీ విజయలక్ష్మీ, ఆర్డీవో పి.గ్లోరియా, తహసీల్దార్ షేక్.సలీమా, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలి

● ప్రభుత్వ కార్యదర్శి కె.విజయానంద్



వీడియో కాన్ఫరెన్స్‌కు బాపట్ల నుంచి హాజరైన కలెక్టర్ జె.వెంకటమురళి, జిల్లా అధికారులు

బాపట్ల, జూలై 24(ఆంధ్రజ్యోతి) : బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని రాష్ట్రప్రభుత్వ కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌కు తెలియజేశారు. గురువారం సాయంత్రం విజయవాడ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ జె.వెంకటమురళి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర, పీ-4ఫౌండేషన్, సానుకూల ప్రజాదృక్పథం, ఆర్‌టీజీఎస్ లెన్స్‌పై సూచనలు, సిటిగ్యాస్ పంపిణీలో సమస్యలపై సమీక్ష చేశారు. బాపట్ల నుంచి కలెక్టర్ జె.వెంకటమురళి మాట్లాడుతూ పాజిటివ్ పర్‌సెప్షన్‌లో భాగంగా మైనింగ్ శాఖకు సంబంధించి 'ఇసుక సరఫరా ధరలో మీ సంతృప్తి' అనే అంశంపై వచ్చిన ప్రతికూలతపై వర్షాకాలం కారణంగా కృష్ణానది జలాల నుంచి 65వేల మెట్రిక్‌టన్నుల ఇసుకను వేమూరు నియోజకవర్గంలోని రీచ్‌లో నిల్వ చేయటం వల్ల అక్కడ నుంచి అద్దంకి, చీరాలకు సరఫరా చేయటంలో ధర ఎక్కువ అవుతుందని కలెక్టర్ తెలిపారు. అద్దంకి, చీరాల ప్రాంతంలో ఇసుక కొరకు గోదాములు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరి కలెక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్, సీపీవో షాలెంరాజు, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఆర్టీసీ డిపోకి మరమ్మతులు



ఆర్టీసీ డిపోకు రంగులు వేస్తున్న దృశ్యం

బాపట్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): బాపట్ల ఆర్టీసి డిపోకు అధికారులు ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టారు. డిపో లోపలకు, బయటకు వచ్చే రోడ్లపై వర్షపునీరు నిలిచి తటాకాలను తలపించేవి. రోడ్డుపై గుంతలు కూడా ఉండేవి. శుక్రవారం రాష్ట్ర రోడ్డు రవాణాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వస్తుండటంతో అధికారులు స్పందించి డిపోకు రంగులు వేయిస్తూ, రోడ్డుపై నీరు నిల్వలేకుండా చర్యలు చేపట్టి జేసీబీతో మట్టిని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. మంత్రి వస్తే కాని మరమ్మతులు చేయారా? అంటూ పట్టణ ప్రజలు విమర్శలు చేస్తున్నారు. డిపోకు కొత్తబస్సులు, సర్వీస్‌లు ఏర్పాటు జరిగేనా అని అడుగుతున్నారు.

విశ్వకవి గుర్రం జాషువాకి ఘన నివాళి



రేపల్లె అంబేద్కర్‌భవన్‌లో గుర్రంజాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

బాపట్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : రాజు జీవించే రాత్రి విగ్రహముల యందు సుకవి జీవించే ప్రజల నాల్కలందు అని కవి ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మహాకవి, విశ్వకవి గుర్రం జాషువా అని సాహితీభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ అన్నారు. గురువారం బాపట్ల సాహితిభారతి ఆధ్వర్యంలో రచయితలు మహాకవి గుర్రంజాషువా వర్థంతి నిర్వహించారు. ఈ సభలో సాహితీభారతి కోశాధికారి ఆదంషఫి, ఉపాధ్యక్షుడు మర్రి మాల్యాద్రిరావు, సాహితీభారతి సభ్యులు దగ్గుమల్లి శామ్యూల్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ గుర్రం జాషువా కుల వివక్షకు గురైనా ఏమాత్రం ఆధైర్యపడక మహోన్నత రచనలు చేశారని పేర్కొన్నారు. అనంతరం రచయతలు కాళీదాసు కామరాజు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, తదితరులు జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

● రేపల్లె, జూలై 24(ఆంధ్రజ్యోతి): మహాకవి గుర్రంజాషువా ఆశయాలను పునికిపుచ్చుకుని యువత ముందుకు వెళ్లాలని ప్రముఖ న్యాయవాది దారం సాంబశివరావు అన్నారు. గురువారం పట్టణంలోని బస్టాండ్ వద్ద అం బేద్కర్ భవనంలో గుర్రంజాషువా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చందోలుదేవదాసు, మాజీ కౌన్సిలర్ జూలకంటి బుజ్జిబాబు, ఉపాధ్యాయులు రెడ్డియ్య, ఎన్ నరేష్‌బాబు, కారుమూ రు బాబూరావు, సుబ్బారావు, రాజారత్నం, డి.రవి, బాబూరావు, కోన శ్రీనివాసరావు, ఎన్ .చంద్రశేఖర్, భాను తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ పరిధిలోని చెరువులు సభ్యులకే ఇవ్వాలి

● ది ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు మారం రవికుమార్



ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు, నాయకులు

బాపట్ల, జూలై 24(ఆంధ్రజ్యోతి): సొసైటీ పరిధిలో లీజుకివ్వ తగిన చెరువులను సొసైటీ సభ్యులకే ఇవ్వాలని ది ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు మారం రవి కుమార్ కోరారు. పట్టణంలోని బెస్తపాలెం రామాలయం వద్ద గురువారం సొసైటీ 80వ వార్షికోత్సవం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ అధ్యక్షుడు మారం రామకృష్ణారావు మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని చెరువులను సొసైటీ సభ్యులకు లీజుకివ్వకుండా పంచాయతీ కార్యదర్శులకు ఎన్నిసార్లు అర్జీలు పెట్టిన ఫలితం లేకుండా ఉందన్నారు. బైలా ప్రకారం సొసైటీ చెరువులను సభ్యులకే ఇచ్చి సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని అధికారులను కోరారు. బాపట్ల, కర్లపాలెం, పెదగొల్లపాలెం, తుమ్మలపల్లి, పేరలి, పేరలిపాడు, చింతాయపాలెం, పెదపులుగువారిపాలెం, యాజలి, గుడిపూడి, నల్లమోతువారిపాలెం, వెదుళ్ళపల్లి, సమ్మెటవారిపాలెం గ్రామాలలో ఉన్న చెరువులను సొసైటీ వారికి లీజుకివ్వాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు గొల్లా శివబాబు, మారం వీరరాఘవులు, గొల్లాఏకాక్షిరి, పాశం భావన్నారాయణ, గొల్లా పంచాక్షకరి, సుబ్బారావు,సాదు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీనియర్ సభ్యులను సన్మానించారు.

రోడ్డుకు ఇరువైపులా మెరకలు తొలగించాలి

● నీరు నిల్వ లేకుండా చేయాలి



రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

కొల్లూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : రోడ్డుకు ఇరువైపులా మెరకలు తొలగించి వర్షపు నీరు నిల్వ లేకుండా చేయాలని కైలాసపురం వాసులు పంచాయితీ కార్యదర్శి శంకరరావుకు విన్నవించుకున్నారు. గురువారం కొల్లూరు లాకు సెంటర్ సమీపంలోని కైలాసపురం సిమెంట్ రోడ్డుపై నిల్వ ఉన్న వర్షపు నీరు గురించి కార్యదర్శికి వివరించారు. రోడ్డుకు ఇరువైపులా గృహాల వారు మెరకలు చేయడంతో వర్షపునీరు రోడ్డుపైనే రోజుల తరబడి నిలబడిపోతుందని, రెండు వేల ఎకరాల మాగాణి భూములకు ఈ రహదారి నుంచే వెళ్లాలని, నిలిచిన వర్షపు నీటి నుంచి ఇబ్బందులు పడుతున్నామని రైతులు చెబుతున్నారన్నారు. గృహాల వారు కూడా రోడ్డుపై నిలిచిన నీటి వల్ల దోమల బెడద ఎక్కువ ఉండి అల్లాడిపోతున్నారని, మెరకలు తొలగిస్తే రోడ్డుపై నీరు నిల్వ లేకుండా పక్కకు వెళ్లిపోతుందని, రోడ్డు మొత్తం పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన కార్యదర్శి మురుగు కాల్వల నుంచి రోడ్డు వరకు ఎటువంటి ఆక్రమణలు ఉన్నా తొలగించి వర్షపు నీరు రోడ్డుపై నిల్వ లేకుండా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

● యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ

బాపట్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో గురువారం అంగన్‌వాడీల జిల్లా స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు ఝాన్సీ అధ్యక్షత వహించగా సుబ్బరావమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంగన్‌వాడీల పోరాటాల ఫలితంగా ఎఫ్‌ఆర్‌ఎస్ రద్దు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ధర్నా చేసిన అనంతరం ప్రభుత్వ అధికారులు నెలాఖరిలోపు జాయింట్ మీటింగ్ వేసి అంగన్‌వాడీ యూనియన్ నాయకులతో చర్చిస్తామని చెప్పారన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే మరోమారు సమ్మెకు సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.రేఖా ఎలిజిబెత్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ మజుందార్, ప్రమీల, సీత, శైలశ్రీ, నిర్మల, మేరీమణి, బసవమ్మ, శారద, సుజీవని, బ్యూలా, అనిత, హేమ, అంగన్‌వాడీ జిల్లా సెక్టార్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంపీటీసీ తనిఖీ



పాఠశాలలో విద్యార్థులకు అందించే భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తదితరులు

కర్లపాలెం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెం వెన్నెలకంటినగర్‌లోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు గురువారం సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి ఆహార పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లకు రుచిగా, శుచిగాను ఆహారాన్ని అందించాలని మధ్యాహ్నభోజన నిర్వాహకులకు ఎంపీటీసీ తెలియజేశారు. మధ్యాహ్న భోజన పథకం పాఠశాలలో పటిష్టంగా అమలు జరిపేవిధంగా పర్యవేక్షిస్తున్న ఆ పాఠశాల హెచ్‌ఎం విజయ్‌కుమార్‌ను ఎంపీటీసీ అభినందించారు.

దోమల నివారణకు చర్యలు



మురుగుకాల్వలో దోమల మందు చల్లుతున్న మున్సిపల్ కార్మికులు

రేపల్లె, జూలై 24(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం కావటంతో పట్టణంలో దోమలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు అన్నారు. గురువారం పట్టణంలో పలువార్డుల్లో దోమలనివారణ కోసం ఎబెట్ ఆయిల్‌ను స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా కురుస్తున్న వర్షాకాలం కారణంగా దోమలు పెరిగే బెడద ఉందని నివారించేందుకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మురుగుకాల్వల్లో యాంటీ లార్వాల్, ఆయిల్ స్ప్రే చేయిస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో విడతల వారీగా దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నామన్నారు. వర్షాకాలం కావటంతో గృహాల చుట్టూ మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు, సెక్రటరీలు సురేంద్ర, నాగమల్లేశ్వరరావు, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ వైర్లు తొలగించటం సరికాదు

● ఏసీటీ నెట్‌వర్క్ కార్మిక సంఘం నాయకుడు విన్నకోట



కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న కేబుల్ ఆపరేటర్లు

బాపట్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : నాలుగు దశాబ్దాలుగా కేబుల్ ప్రసారాలు ప్రజలకు అందిస్తున్న ఏసీటీ కేబుల్ వైర్‌లను తొలగించటం సరికాదని ఏసీటీ నెట్‌వర్క్ కార్మిక సంఘం నాయకులు విన్నకోట వీరయ్యానాయుడు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం పరిసర ప్రాంతాల్లో బీసీటీ నిర్వాహకులు ఏసీటీ కేబుళ్లను కట్ చేస్తూ ప్రసారాలకు అంతరాయం కలిగిస్తున్నారని తెలిపారు. దీనిని నిరసిస్తూ ఏసీటీ కార్యాలయం దగ్గర నుంచి అంబేద్కర్ సర్కిల్ మీదగా తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని జిల్లా రెవెన్యూఅధికారి జి.గంగాధర్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఏసీటీ కేబుల్‌వైర్లను తొలగిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

వీవీఐటీయూలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్

పెదకాకాని, జూలై 24 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బహుళ దేశాల్లో విద్యా, అధ్యయన అవకాశాలపై అవగాహన కలిగించేందుకుగాను ఐడీపీ గుంటూరు ఆధ్వర్యంలో వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నొలాజికల్ యూనివర్సిటీలో గురువారం గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్- 2025 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐదు దేశాల నుంచి 13 విశ్వవిద్యాలయాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సదస్సును వీవీఐటీయూ రిజిస్ట్రార్ వై.మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వీవీఐటీయూ రిజిస్ట్రార్ వై.మల్లికార్జునరెడ్డి, ఐడీపీ గుంటూరు మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లాపరిషత్ డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ

పేదలకు భరోసానివ్వటమే పీ-4లక్ష్యం

● డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ

బాపట్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : పేదలకు భరోసా నివ్వటమే పీ-4లక్ష్యమని జిల్లాపరిషత్ డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ పేర్కొన్నారు. బాపట్ల మండలప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లకు పీ-4 పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి డిప్యూటీ సీఈవో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో 20శాతంగా ఉన్న పేదల అవసరాలను 10శాతంగా ఉన్న ఆర్థిక పరిపుష్టి గల కుటుంబాలవారు మానవతా దృక్పథంతో ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీ-4 పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఈ మహాసంకల్పంలో ప్రభుత్వ ఉద్యోగులు భాగస్వాములై పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని ఆయన కోరారు. బంగారు కుటుంబాలకు అండగా నిలిచే వారికి మార్గదర్శులని నామకరణ చేశారన్నారు. కేవలం ఆర్థిక సాయమే కాకుండా సామాజిక, విద్య, వైద్యం, వృత్తి నైపుణ్యం, మానసిక వికాసానికి సలహాలు చేయూతనివ్వటం ఈ పథకంలో బాగమేనని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాబురావు, డిప్యూటీ ఎంపీడీవో జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేక్‌కట్ చేసి సినిమా వీక్షించిన ఎమ్మెల్యే వేగేశన



జనసేన నాయకులు, పవన్‌కల్యాణ్ అభిమానులతో కలిసి సినిమా హాలు దగ్గర కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ , విన్నకోట సురేష్ తదితరులు

బాపట్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : జీబీసీరోడ్డులోని శ్రీనివాస థియేటర్ వద్ద నాయకులు, అభిమానులతో కలిసి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ కేక్‌కట్ చేశారు. జనసేన నాయకుడు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అభిమానులు పెద్దఎత్తున తరలి వచ్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ నటనలోనే కాక ప్రజాసేవలో కూడా అగ్రగామిగా నిలుస్తారని ప్రశంసించారు. పార్టీశ్రేణులు, అభిమానులతో కలిసి సినిమా వీక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, జనసేన నాయకులు కారుమూరి అంజనేష్, విష్ణుమొలకల చంద్రమోహన్, సంగీత ఏసోబు, ధర్మారావు, పసుపులేటి మహేష్, గొట్టిపాటి శ్రీకృష్ణ, ఎన్ తేజ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరికి పిల్లర్ ఆఫ్ రోటరీ అవార్డు



అవార్డు అందుకున్న ఏలూరి హరిబాబును అభినందిస్తున్న బాపట్ల రోటరీక్లబ్ నాయకులు

బాపట్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : రోటరీక్లబ్ కార్యక్రమాల్లో పాల్గొంటూ రోటరీలో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పర్చుకున్న బాపట్ల రోటరీక్లబ్ సీనియర్ సభ్యులు ఏలూరి హరిబాబుకు రోటరీలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పిల్లర్ ఆఫ్ రోటరీ అవార్డు లభించింది. అవార్డు అందుకున్న ఏలూరి హరిబాబుకు గురువారం విజయలక్ష్మీపురంలోని రోటరీకళ్యాణ మండపంలోని అభినందన కార్యక్రమం నిర్వహించారు. రోటరీ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతను అభినందించారు. కార్యదర్శి కొత్త ఆంజనేయప్రసాద్, కొత్త సుబ్బారావు, బూర్లె రామసుబ్బారావు, జిట్టా శ్రీనివాసరావు, జేవీ కృష్ణారావు, ఎస్ రమేష్‌బాబు, కొల్లా శ్రీనివాసరావు, కోళ్ళపూడి ఉపేంద్రగుప్తా, ఎం.సుధీర్‌కుమార్, తాళ్ళూరి మల్లికార్జునరావు, మస్తాన్‌వలి, కోళ్ళపూడి బాలాజి, వెంకటేశ్వరరావు, పిన్నిబోయిన శ్రీమన్నారాయణ, తటవర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో టీబీపై అవగాహన



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు

బాపట్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్తభారత్ అభియాన్ క్యాంపెయిన్‌లో భాగంగా గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా లెప్రసీ, టీబీ, హెచ్‌ఐవీ నివారణాధికారి ఆదేశాల మేరకు విద్యార్థులకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. రెండువారాలకు మించి దగ్గు, జ్వరం, బరువుతగ్గటం, దగ్గినప్పుడు కళ్లెలో రక్తం రావటం, రాత్రిపూట చెమటలు వంటి లక్షణాలు ఉంటే వెంటనే టీబీ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. టీబీ నిర్ధారణైతే ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందన్నారు. ఆరునెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే నయమౌతుందన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆహా.. అమరావతి!


వేగంగా నిర్మాణం జరుగుతున్న ఏపీ సెక్రటేరియట్ హెచ్ఓడీ భవన నిర్మాణం


తుది దశకు ప్రభుత్వ ఉద్యోగుల భవన సుముదాయం


శరవేగంగా ఈ6, ఎన్10 జంక్షన్ అండర్ డ్రెయినేజీ పనులు


ఏపీ సెక్రటేరియట్ హెచ్ఓడీ భవనాల గ్రౌండ్ వర్క్ పనులు





ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్మాణ పనులు జోరందుకున్నాయి. సెక్రటేరియట్ హెచ్ఓడీల భవనాల నిర్మాణం వేగంగా జరుగుతుండగా.. ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాలు తుది దశకు చేరుకున్నాయి. సైడ్ డ్రెయిన్లు, గ్రీనరీ, పైపులైన్, ఎలక్ట్రికల్ పనులతో అంతా హడావిడిగా మారింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అమరావతి ఆహ్లాదకరంగా కనువిందు చేస్తోంది.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్



అరచేతిలో పుర సేవలు!

● సేవా మిత్ర మాదిరి.. పుర మిత్ర మొబైల్ యాప్
● మొత్తం 150 రకాల సేవలు
● సచివాలయ సిబ్బంది స్పెషల్ డ్రైవ్

ప్రజల చెంతకే పరిపాలనను తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ఇప్పటికే వాట్సాప్ గవర్నెన్స్ పేరుతో పలు రకాల సేవలను ప్రజల అర చేతిలోకి తెచ్చిన ప్రభుత్వం.. పురపాలక సేవలను కూడా పౌరుల చెంతకు తెచ్చేందుకు చర్యలు చేపట్టింది. పట్టణాలు, నగరాల్లో ఉండే ప్రజలకు పౌర సేవలను సులభతరం చేయడం కోసం సేవా మిత్ర మాదిరిగా 'పురమిత్ర' యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దానిపై అవగాహన కల్పిస్తూ సచివాలయాల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తోంది.

గుంటూరు, జూలై 24(ఆంధ్రజ్యోతి): పట్టణాల్లో ఉండే ప్రజలు పౌర సేవల కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వస్తుంది. నగరాల్లో అయితే ఈ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటుంది. మున్సిపాలిటీలకు పన్నులు కట్టాలన్నా, చార్జీలు చెల్లించాలన్నా, ఏదైనా సమస్యపై ఫిర్యాదులు చేయాలన్నా గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సి ఉంటుంది. వార్డు సచివాలయాలు వచ్చిన తర్వాత వారంతా స్థానిక సచివాలయాల దగ్గరకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు ఆపాటి ఇబ్బంది కూడా లేకుండా చేయడం కోసం రాష్ట్ర పురపాలక శాఖ 'పురమిత్ర' యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ద్వారా అనేక రకాల డిజిటల్ సేవలు అందుబాటులోకి తెచ్చింది.

రోజుల వ్యవధిలోనే పరిష్కారం

రోజుల వ్యవధిలోనే సమస్యల పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. సమస్యను పంపేందుకు యాప్‌లో ఫీచర్స్ కూడా పొందుపరిచారు. మన చుట్టూ ఉన్న సమస్యను ఫొటో తీసి, వాయిస్ రికార్డుతో అక్షరాలను టైప్ చేసి పంపించే విధంగా యాప్‌ను రూపొందించారు. పంపిన సమస్య, ఆ సమాచారం నేరుగా సంబంధిత విభాగాధికారికి వెళ్తుంది. పరిష్కారం చూపేందుకు కనీసం మూడు నుంచి 15 రోజులు, లేదా 30 రోజుల వ్యవధి నిర్ణయించారు. సమస్య తీవ్రత బట్టి పరిష్కారం చూపిస్తారు.

యాప్‌ను ఎలా ఇన్‌స్టాల్ చేసుకోవాలి?

ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ వాడేవారు గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి 'పురమిత్ర' అని టైప్ చేస్తే యాప్ ప్రత్యక్షమవుతుంది. దాన్ని మొబైల్‌లోకి ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఆ తరువాత ఓపెన్ బటన్ క్లిక్ చేసి యాప్‌ను ఓపెన్ చేసుకోవాలి. మున్సిపాలిటీ, కార్పొరేషన్‌ను ఎంపిక చేసుకోవాలి. వాటి పరిధిలోని సచివాలయాన్ని ఎంచుకోవాలి. ఆ తరువాత పేరు మొబైల్ నంబర్ ఎంటర్ చేయాలి. ఎంటర్ చేసిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీని ఎంటర్ చేస్తే యాప్‌లో సేవలకు సంబంధించిన ఆప్షన్లు కనిపిస్తాయి. పబ్లిక్ హెల్త్, మొదలు రెవెన్యూ సేవల వరకూ 8 విభాగాలు కనిపిస్తాయి. మన సమస్య ఏ విభాగానికి సంబంధించినదైతే ఆ విభాగాన్ని టచ్ చేస్తే అందులో పలు రకాల సేవలకు సంబంధించిన ఆప్షన్స్ కనిపిస్తాయి. వాటిని క్లిక్ చేసి మన సమస్యను ప్రభుత్వానికి తెలియజేయవచ్చు.

యాప్ ద్వారా 150 సేవలు



పురమిత్ర యాప్ ద్వారా మొత్తం 150 సేవలు అందుబాటులోకి తెస్తున్నారు. రెవెన్యూ, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలకు సంబంధించిన 150 రకాల సేవలు అందుబాటులోకి తెచ్చారు.

● పన్ను చెల్లింపులు, కుళాయి చార్జీల చెల్లింపులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులు, వివాహ ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకునే సదుపాయం ఈ యాప్‌లో కల్పించారు.

● తమ ఆవాసాల వద్ద ప్రజలు ఎదుర్కొనే రోజువారీ సమస్యలపై అధికారులకు ఎప్పటికప్పుడు ఫిర్యాదులు కూడా చేయవచ్చు. తాగునీటి సరఫరా సమస్య, విద్యుత్ అంతరాయాలు, పారిశుధ్య నిర్వహణ, డ్రెయినేజీ సమస్య, రహదారుల సమస్యలపై ప్రభుత్వానికి ఫిర్యాదులు కూడా చేసే సదుపాయం ఈ యాప్‌లో కల్పించారు.

● పారిశుధ్య నిర్వహణకు సంబంధించి దోమలు, వీధికుక్కల సమస్య, శ్మశాన వాటికల సమస్య, బయో, మెడికల్ వ్యర్థాల తొలగింపు, వీధులను శుభ్రం చేయకపోవడం, గుర్తు తెలియని మృతదేహాలు, సామూహిక మరుగుదొడ్ల నిర్వహణ, రోడ్ సైడ్ ఆహార కల్తీ, గార్బేజ్ బిన్‌ల ఏర్పాటు, చెత్త తొలగింపు వంటి మొత్తం 53 రకాల సేవలు అందుబాటులో ఉంచారు.

● టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి పార్కింగ్ సమస్య, అనధికార ప్రకటనలు, బోర్డులు, హోర్డింగులు, ట్రీ గార్డుల సమస్య, అనధికార కట్టడాలు, కమ్యూనిటీ హాళ్ల దుర్వినియోగం, ప్రమాదకరంగా ఉన్న తీగల సమస్య, సెల్ టవర్ల సమస్య, మార్కెట్ సమస్యలు, ఫుట్‌పాత్‌ల నిర్వహణ, ఆక్రమణ వంటి 13 రకాల సమస్యలపై ఫిర్యాదులు చేయవచ్చు.

● వాటితోపాటుగా నీటి సరఫరాకు సంబంధించి 4, పట్టణ పేదరిక నిర్మూలనుకు సంబంధించి 12 సేవలు, పాలనా పరమైన సేవలు, 6,ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 16, వీధి దీపాల సమస్యపై 3, రెవిన్యూ విభాగానికి సంబంధించి 12 సేవలు ఈ యాప్‌లో అందుబాటులోకి తెచ్చారు. వీటికి సంబంధించిన సమస్య తలెత్తినప్పుడు ఇంట్లో నుంచే ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

ప్రకాశం బ్యారేజీకి కొనసాగుతున్న వరద ఉధృతి

● దిగువకు 25 క్యూసెక్కులు ● డెల్టా కాల్వలకు 4,321 క్యూసెక్కులు విడుదల



తాడేపల్లి టౌన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలలకు ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి గురువారం కొనసాగింది. ఎగువన ఉన్న ప్రధాన వాగులు వజినేపల్లి నుంచి 1018, వెలగలేరు నుంచి 2070, కీసర నుంచి 2193, పాలేరు నుంచి 2595 మొత్తం వరద నీరు 27,605 క్యూసెక్కులు బారేజి రిజర్వాయర్ వద్దకు వచ్చి చేరుతోంది. రిజర్వాయర్‌లో 11.8 అడుగుల నీటి మట్టం నమోదు అవుతుండగా 35 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి దిగువకు 25,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాగా తూర్పు డెల్టా కాల్వలకు 3,305, పశ్చిమ డెల్టా కాల్వకు 1016 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు జేఈ రాజేష్ తెలిపారు.

సీఆర్డీఏ జాబ్ మేళా సద్వినియోగం

తుళ్లూరు, జులై 24(ఆంధ్రజ్యోతి) ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ(ఏపీ సీఆర్డీఏ) ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ సౌజన్యంతో తుళ్లూరు సీఆర్డీఏ స్కిల్ హబ్ ప్రాంగణంలో గురువారం జాబ్ మేళా జరిగింది. ఈ మేళాలో మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, ఎఫ్ ట్రానిక్స్ సిస్టం ప్రవేటు లిమిటెడ్, డిక్సన్ టెక్నాలజీస్, హవెల్స్ ఇండియా, కురాకు ఫైనాన్సియల్ సీర్వసెస్, ఫోర్డ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. 400కి పైగా టెక్నికల్ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ జాబ్ మేళా నిర్వహించారు. మేళాలో 318 మంది అభ్యర్థులు హాజరు కాగా, 102 మందికి ఉద్యోగాలు లభించాయి. వీరిలో 30 మంది అభ్యర్థులు ఆయా కంపెనీల హెచ్ఆర్‌ల ఆఫర్ లెటర్లు అప్పుడే అందుకున్నారు. ఈ క్యాక్రమంలో ఏపీఎస్ఎస్‌డీసీ ప్లేస్‌మెంట్ అధికారి అరుణ కుమారి, సీఆర్డీఏ డీసీడీఓ బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. సీఆర్డీఏ సీనియర్ లైవ్‌లీ హుడ్ ఆఫీసర్ శంకరు, జూనియర్ లైవ్‌లీ హుడ్ స్పెషలిస్ట్ క్రాంతి కుమార్, నరసింహం, వెంకటేశ్వర్లు పాల్గొని జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించారు.

మిర్చి యార్డులో అక్రమాలపై..

మార్కెటింగ్ కమిషనర్‌కి ఫిర్యాదులు

● విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని డీడీకి ఆదేశాలు

గుంటూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మిర్చి యార్డులో జరుగుతోన్న అక్రమాలపై గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ఫిర్యాదుపై విచారణ జరుగుతుండగా.. మరో నలుగురు ఫిర్యాదులు పంపించారు. సీఎంని అడ్రస్ చేస్తూ మార్కెటింగ్ కమిషనర్ కార్యాలయానికి రిజిష్టర్ పోస్టులో నాలుగు ఫిర్యాదులు అందాయి. దీంతో వాటిపై విచారణ జరిపి సమగ్ర నివేదిక ఇవ్వాలని మార్కెటింగ్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ దివాకర్‌కు మార్కెటింగ్ కమిషనర్ విజయ సునీత ఆదేశాలు జారీ చేశారు. ఏక కాలంలో ఈ విచారణలు మిర్చి యార్డులో జరుగుతున్నాయి. ఎమ్మెల్యే మాధవి ఫిర్యాదుపై సెలెక్షన్ గ్రేడ్ సెక్రెటరీ చంద్రిక విచారణ జరపనుండగా.. నలుగురి ఫిర్యాదులపై ఆర్‌డీడీ దివాకర్ విచారణ చేస్తున్నారు. దీంతో మార్కెటింగ్ శాఖలో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

పంచాయతీ రాజ్‌లో..

ఎంప్లాయీస్ ఎన్నికల సందడి

● ఆగస్టు 5న జిల్లా పరిషత్ యూనిట్‌కు ఎలక్షన్
● 7 నుంచి ఉమ్మడి జిల్లాలోని యూనిట్లకు

గుంటూరు సిటీ, జూలై 24(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు జిల్లా అధ్యక్షుడు జొన్నల పూర్ణ చంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కూచిపూడి మోహన్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఆగస్టు 5న సాయంత్రం 4 గంటలకు గుంటూరు జిల్లా పరిషత్ యూనిట్‌కు ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. తదుపరి ఉమ్మడి జిల్లాలోని యూనిట్‌లకు ఎన్నికల ప్రక్రియ ఆరంభం అవుతుందన్నారు. గుంటూరు రూరల్, ప్రత్తిపాడు యూనిట్‌లకు 7న, మంగళగిరి, తాడికొండ యూనిట్‌లకు 11న, పెదకూరపాడు, రాజుపాలెం, ఫిరంగిపురం యూనిట్‌లకు 12న ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. అదేవిధంగా నరసరావుపేట డివిజన్ నాదెండ్ల, నరసరావుపేట యూనిట్‌లకు 7న, వినుకొండ, ఈపూరు యూనిట్లకు 11న ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. గురజాల డివిజన్ పిడుగురాళ్ల, గురజాల, మాచర్ల యూనిట్‌లకు 12న ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. తెనాలి డివిజన్ దుగ్గిరాల, తెనాలి, అమర్తలూరు యూనిట్‌లకు ఆగస్టు 7న, పొన్నూరు, బాపట్ల యూనిట్‌లకు 11న, రేపల్లె, నగరం యూనిట్ లకు 12న ఎన్నికలు జరుగుతాయని వివరించారు. ఎన్నికల అధికారులుగా పలువురు ఏఓలను నియమించినట్లు వెల్లడించారు.

ఏవో..ప్రమోషన్లు?

● అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ల ఎదురు చూపులు
● ఖాళీలు ఉన్నా.. కరుణ చూపని జడ్పీ అధికారులు
● సెక్షన్‌లలో చక్కర్లు కొడుతున్న ఫైల్

గుంటూరు సిటీ, జూలై 24(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్‌లో ప్రమోషన్‌ల కోసం ఉద్యోగులు తపస్సు చేయాల్సి వస్తోంది. ఖాళీలు ఉన్నా ఉద్యోగోన్నతి కల్పించే విషయంలో అధికారుల కరుణ కరువైనట్లు కనిపిస్తోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 57 మండలాలు, జిల్లా పరిషత్‌లో మొత్తం 67 మంది ఏఓ (అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్)లు ఉండాలి. వాటిలో ప్రస్తుతం సుమారు 9 వరకు ఖాళీలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం అర్హత కలిగిన సీనియర్ అసిస్టెంట్‌లతో ప్యానల్ రూపొందించి ఖాళీ అయిన స్థానాల్లో నియమించాలి. కొద్ది రోజులుగా అర్హత కలిగిన సీనియర్ అసిస్టెంట్లు పదోన్నతి ఫైల్‌కు మోక్షం కల్పించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. అయినా కూడా సంబంధిత ఫైల్ ముందుకు సాగడం లేదని తెలుస్తోంది.

ఇవిగో ఖాళీలు

మండల పరిషత్‌లో ఎంపీడీఓ తర్వాత అత్యంత కీలకమైన పాత్ర పరిపాలన అధికారిదే. ప్రభుత్వం పరిపాలన అధికారులుగా వారికి కీలకమైన బాధ్యతలు అప్పగించింది. ప్రాధాన్యం కలిగిన పోస్టులు చాలా చోట్ల ఖాళీగా ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో బొల్లాపల్లి, గురజాల, శావల్యాపురం, పిట్టలవానిపాలెం, ప్రత్తిపాడు, ఈపూరు, నూజెండ్ల మండలాల్లో పూర్తిస్థాయి ఖాళీలున్నాయి. ఈ నెలాఖరుకు రాజుపాలెం, రొంపిచర్ల కూడా ఖాళీ అవుతాయి. ఆగస్టు 15 నాటికి మరో పోస్ట్ కూడా ఖాళీ అవుతుంది. ప్రస్తుతం ఖాళీ ఉన్న స్థానాల్లో సీనియర్ అసిస్టెంట్‌లను నియమిస్తే వారి కింద వారికి కూడా ప్రమోషన్‌లకు అవకాశం వస్తుంది. ఎన్నో సంవత్సరాల నుంచి అర్హత ఉండి ఇంకా జూనియర్ అసిస్టెంట్‌లకు సీనియర్ అసిస్టెంట్‌లుగా, రికార్డు అసిస్టెంట్‌లకు జూనియర్ అసిస్టెంట్‌లుగా, ఆఫీస్ సబార్డినేటర్లకు రికార్డు అసిస్టెంట్లుగా ప్రమోషన్ లభిస్తుంది. ఇలా ఒక ప్రమోషన్‌తో చాలా మంది వ్యవహారం ముడిపడినందున అధికారులు ఏఓల ఫైల్ కు మోక్షం కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. నాలుగు నెలల క్రితం ఖాళీ అయిన స్థానాల్లో కనీసం ఈ నెలాఖరుకు అయినా ఉద్యోగోన్నతి నియామకాలు చేపడతారని సీనియర్ అసిస్టెంట్‌లు ఆశపడుతున్నారు.


ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయం

తిలాపాపం తలా ఎంత?

● రూ.40 కోట్ల భూ అక్రమ రిజిస్ట్రేషన్‌పై పునర్విచారణ
● రంగంలోకి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డీఐజీ
● జిల్లా రిజిస్ట్రార్ ఆధ్వర్యంలో నేటి నుంచి విచారణ
నకిలీ రిజిస్ట్రేషన్‌పై ఏసీబీ కన్ను..?

గుంటూరు సిటీ, జూలై 24(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో సంచలనం సృష్టించిన రూ.40 కోట్ల భూమి నకిలీ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో సమగ్ర విచారణ జరిపించాలని స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ నిర్ణయించినట్లు తెలుస్తోంది. అసలు ఈ మొత్తం వ్యవహారంలో నరసరావుపేట మాజీ జాయింట్ రిజిస్ట్రార్‌తో పాటు, మిగిలిన వారి పాత్ర ఎంత మేరకు ఉందన్న వ్యవహారంపై లోతైన పరిశీలన చేయాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐ జీ నిర్ణయించినట్లు సమాచారం. తమ భూమిని నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని గతంలోనే బాధితుడు కొత్తపల్లి శ్రీనివాసరావు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీని కలిసి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన విచారణ జరిపించి కేసు నమోదు చేయించాలని అప్పటి జిల్లా రిజిస్ట్రార్‌ను ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా రిజిస్ట్రార్ మారడం, అప్పట్లో జరిగిన విచారణ సమగ్రంగా లేకపోవడంతో మళ్లీ పునర్విచారణ జరిపించాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. శుక్రవారం నుంచి విచారణ ఆరంభమయ్యే అవకాశం ఉంది.

మాచర్ల ఇన్‌చార్జి రిజిస్ట్రార్ పాత్ర..

గుంటూరుకు చెందిన కొత్తపల్లి పద్మజ భూమిని నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో రోజుకొక పేరు తెరపైకి వస్తోంది. అప్పట్లో నరసరావుపేటలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి ప్రస్తుతం మాచర్ల ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా ఉన్న వ్యక్తి మొదట ఆభూమికి 18 జీపీఏలు చేసినట్లు తేలింది. ఆ తర్వాత రోజు విధులకు హాజరైన నరసరావుపేట మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఆ దస్తావేజులకు ఆమోదం తెలిపినట్లు సమాచారం. ఆ దస్తావేజులకు గుంటూరులోని కొరిటెపాడు సబ్ రిజిస్ట్రార్ అప్రూవల్ ఇచ్చారు. కొత్తపల్లి శ్రీనివాసరావు నల్లపాడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో నరసరావుపేట మాజీ జాయింట్ రిజిస్ట్రార్, కొరిటపాడు సబ్ రిజిస్ట్రార్ పేర్లు ఉన్నాయి. వారిపై కేసు కూడా నమోదైంది. మాచర్ల ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ పేరు కూడా కేసులో చేర్చాలని బాధితులు పోలీసులను కోరుతున్నట్లు తెలిసింది.

రాయబేరాలు..

మొత్తం రిజిస్ట్రేషన్ శాఖకే తలవంపులు తెచ్చిన మాజీ జాయింట్ రిజిస్ట్రార్‌ను కేసు నుంచి తప్పించేందుకు భారీ ప్రయత్నం జరుగుతుంది. అదే శాఖకు చెందిన కొందరు ఈ వ్యవహారంలో అసలు ఆయన తప్పు లేదని అంటున్నారు. ఆయన తప్పు లేకపోతే అసలు దోషులు ఎవరు అన్న దానిపై అక్కడ సమాదానం దొరకడం లేదు. ఈ వ్యవహారంలో అందరికీ శిక్ష పడాలని బాధితుడు శ్రీనివాసరావు అంటున్నారు. ఈ కేసు ఒక నమూనా కావాలని ఆయన పేర్కొన్నారు.

నరసరావుపేట రైటర్ పెట్టుబడి..

రూ.40 కోట్ల భూమికి నకిలీ రిజిస్ట్రేషన్ చేయించేందుకు నిందితులు భారీ మొత్తంలో ముడుపులు ముట్టజెప్పారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒక్కొక్కరికి రూ.10 లక్షలు తగ్గకుండా ఏర్పాటు చేశారని వెల్లడయ్యింది. ఆ నగదును నరసరావుపేట లోని దస్తావేజు రైటర్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అలా పెట్టుబడి గా పెట్టిన సొమ్మును రాబట్టుకునేందుకు నకిలీ రిజిస్ట్రేషన్ ద్వారా సంక్రమించిన భూమిని తాకట్టు పెట్టినట్లు చెబుతున్నారు. ఈ భూమి మీద సుమారు రూ. 7 కోట్ల వరకు తాకట్టు సొమ్మును పొందినట్లు తెలుస్తోంది. ఆ మొత్తాన్ని తలా కొద్దిగా వాటాలు వేసుకొని పంచుకున్నారని ప్రచారం జరుగుతోంది.

నకిలీ రిజిస్ట్రేషన్‌పై ఏసీబీ కన్ను?

గుంటూరు కు సంబంధించిన రూ. 40 కోట్ల భూమి నకిలీ రిజిస్ట్రేషన్ వ్యవహారం లో అధికారుల పాత్రపై ఏసీబీ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. నకిలీ రిజిస్ట్రేషన్ కు అద్యులైన నరసరావుపేట మాజీ జాయింట్ రిజిస్ట్రార్, కొరిటెపాడు సబ్ రిజిస్ట్రార్, మాచర్లలో ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా ఉన్న సీనియర్ అసిస్టెంట్‌ల వివరాలను ఏసీబీ అధికారులు సేకరించినట్లు తెలిసింది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు కూడా సంబంధిత అధికారులు తీసుకున్నట్లు తెలుస్తోంది. అసలు ఈ నకిలీ రిజిస్ట్రేషన్ కోసం ఎంత మొత్తం చేతులు మారింది.. ఎవరెవరికి వాటాలు దక్కింది అన్న దానిపై కూడా వివరాలు సేకరిస్తునట్లు సమాచారం. ఈ వ్యవహారంలో అప్పటి జిల్లా రిజిస్ట్రార్ పాత్రపై కూడా ఆరా తీస్తున్నట్లు తెలిసింది.



జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ విభాగాలను పరిశీలిస్తున్న ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, ఎస్పీ దామోదర్ తదితరులు

పోలీసు సేవలు ప్రజలకు చేరువ కావాలి

● గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి
● సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి
● జిల్లా పోలీసు కార్యాలయంలో వార్షిక తనిఖీలు

ఒంగోలు క్రైం,జూలై24(ఆంధ్రజ్యోతి): పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ విభాగాలను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకొని విధులు నిర్వహించి ప్రజలకు పోలీసు సేవలను చేరువ చేయాలని కోరారు. నూతన సాంకేతిక పద్ధతులపై పోలీసులకు నిరంతరం అవగాహన కలిగించేందుకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. డిజిటలైజేషన్ ద్వారా పారదర్శకత, సమర్థత పెరిగి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అదే విధంగా సిబ్బందికి సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పోలీసుల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎస్పీ ఏఆర్ దామోదర్, అదనపు ఎస్పీ కే.నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ రమణకుమార్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏవో రామ్మోహనరావు, సీఐలు రాఘవేంద్ర, దేవప్రభాకర్, సూర్యనారాయణ, దుర్గా ప్రసాద్ ,విజయకృష్ణ, మేడా శ్రీనివాసరావు, నాగరాజు, శ్రీకాంత్ బాబు, సుధాకర్, షమీముల్లా, సిబ్బంది ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో చినఓబులేషు

రెండు ఓట్లు ఉంటే నిబంధనల ప్రకారం నేరం

● డీఆర్వో చినఓబులేషు

ఒంగోలు కలెక్టరేట్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలని, రెండో ఓటు కలిగి ఉంటే నేరమని డీఆర్వో చిన ఓబులేషు పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్వో చాంబర్‌లో గురువారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండేసి ఓట్లు కలిగిన వారు వెంటనే ఒక ఓటును రద్దు చేసుకోవాలన్నారు. నివాసం ఉన్న చోట మాత్రమే ఓటును కలిగి ఉండాలని చెప్పారు. ఎవరైనా రెండో ఓటును రద్దు చేసుకోకుంటే కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నేరంగా పరిగణిస్తారని స్పష్టం చేశారు. అటువంటి వారికి సెక్షన్31 పీఆర్ఎ1950 ప్రకారం ఒక ఏడాది జైలు శిక్ష లేదా జరిమానా ఉంటుందని తెలిపారు. అలాగే ఓటుకు తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం చేసుకోవాలని కోరారు. 18 ఏళ్ళు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు పొందాలని చెప్పారు. ఒంగోలు నగరంలో పాటు జిల్లాలోని వివిధ పట్టణాల్లో డోరు నెంబర్లు లేకపోతే వెంటనే వేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తావించిన పలు అంశాలపై డీఆర్వో స్పందిస్తూ వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలు లక్ష్మీప్రసన్న, ఎం.కేశవర్ధనరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎస్.జాన్సన్, ఎ.కుమార్, ఎస్.వరకుమార్, ఎంవీ.సత్యనారాయణ, కె.రవీంద్రారెడ్డి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, కార్పొరేషన్ డీపీవో బాబురావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వెంకటరావు, క్రాంతికుమార్, రసూల్, గుర్రం సత్యనారాయణ, రఘురాం, సుదర్శన్, తహసీల్దార్లు, డీటీలు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగుపై రైతుల్లో సందిగ్ధం

సీజన్ మొదలైనా ముందుకురాని వైనం
గత ఏడాది పంటలకు దక్కని గిట్టుబాటు ధరలు
ఇంకా అమ్ముడుపోని పొగాకు
ఆశాజనకంగా లేని శనగ దిగుబడి
బీడులుగా సాగు భూములు

పర్చూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : ఓ వైపు పండిన పంటలు కొనే దిక్కులేని పరిస్థితి. మరో వైపు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులకు ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో ఈ ఖరీఫ్‌లో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. జూన్ - జూలై నెలల్లో ఖరీఫ్ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతుంటాయి. అయితే ఈ ఏడాది పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఎక్కడా సాగు ఊసే కనిపించడం లేదు. పర్చూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఈ ఖరీఫ్‌లో కూరగాయల తోటలు మినహా పైర్లు సాగుచేసిన దాఖలాలు కనిపిం లేవు. దీనికి కారణం పొగాకు అమ్ముడుపోకపోవడం ఒకటైతే, ధరలు లేక మిర్చి కూడా కొనేవారు లేకపోవడంతో రెండోది. రైతుల వద్దే నిల్వలు పేరుకుపోయాయి. మరో వైపు గతేడాది శనగల దిగుబడులు ఆశించిన మేర లేకపోవడంతో శనగ సాగు అంత ఆశాజనకంగా లేదు. దీంతో ప్రస్తుతం రైతులు మేడిపట్టాలంటే వెనకడుగు వేస్తున్నారు. మరో వైపు రైతాంగాన్ని అప్పులు సతమతం చేస్తున్నాయి. బయట తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక తల్లడిల్లిపోతున్నారు. దీంతో సేద్యపు పనులు ప్రారంభించకపోవడంతో పొలాలు బీళ్లుగా మారుతున్నాయి. ఇక పొలాలు కౌలుకు చేసేందుకు కౌలుదారులు కూడా ముందుకు రావడం లేదు. దీంతో యజమానులే దుక్కులు దున్ని ఎవరో ఒకరు కౌలుకు తీసుకోక పోతారా..? అని ఎదురు చూస్తున్నారు. ప్రస్తుత స్థితిలో ఖరీఫ్ సంగతేమో కానీ, రబీలోనైనా ఏ పంటను సాగుచేయాలో రైతులకు అర్థంకాని పరిస్థితి ఉంది. అయితే వ్యవసాయ అధికారులు మాత్రం రైతులను ఖరీఫ్ సాగుకు సన్నద్ధం చేసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

భూములను ఖాళీగా ఉంచొద్దు

ఖరీఫ్‌లో వ్యవసాయ భూములను సాగుచేయకుండా ఖాళీగా ఉంచవద్దని పర్చూరు ఏడీఏ ప్రవీణ అన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గుచూపాలన్నారు. ఒకే పంటను అధిక విస్తీర్ణంలో సాగుచేయకుండా వివిధ రకాల పంటలను సాగుచేసుకోవాలన్నారు. నీటివసతి ఉన్న రైతులు మొక్కజొన్న, జొన్న వంటి పంటలను సాగుచేసుకోవాలన్నారు. పొగాకును ఎట్టి పరిస్థితుల్లో సాగుచేయవద్దన్నారు.



పర్చూరులో సాగు చేయక పోవటంతో చిల్లచెట్లతో బీడుగా మారిన వ్యవసాయ భూమి



రామాయపాలెం సమీపంలో గోతులమయంగా ఉన్న తిమ్మాయపాలెం-మారెళ్ల రోడ్డు

రహదారికి సరిహద్దు ఇక్కట్లు

● తిమ్మాయపాలెం- మారెళ్ల రోడ్డు రెండు జిల్లాల సరిహద్దు కావడమే శాపం
● కనీస మరమ్మతులు కూడా చేయని వైనం

అద్దంకి, జూలై24(ఆంధ్రజ్యోతి): రెండు జిల్లాల సరిహద్దు కావడంతో తిమ్మాయపాలెం- మారెళ్ల గ్రామాల మధ్య రహదారి అభివృద్ధికి ఆటకంగా మారింది. ఈ రోడ్డుకు కనీసం మరమ్మతు కూడా లేకపోవడంతో రాకపోకలకు నరకయాతన అనుభవిస్తున్నారు. బాపట్ల జిల్లా పరిధిలోని అద్దంకి మండలం తిమ్మాయపాలెం నుంచి ముండ్లమూరు మండలం మారెళ్ల మీదుగా మక్కెనవారిపాలెం వరకు ఆర్అండ్‌బీ రోడ్డు ఉంది. ఈ రోడ్డును సుమారు రెండు దశాబ్దాల క్రితం బీటీగా అభివృద్ధి చేశారు. అయితే జిల్లాల విభజన తరువాత అద్దంకి మండల పరిధిలోని రోడ్డు బాపట్ల పరిధిలోకి, ముండ్లమూరు మండలం పరిధిలోని రోడ్డు ప్రకాశం జిల్లా పరిధిలోకి వెళ్లాయి. ఈ నేపథ్యంలో రోడ్డు మరమ్మతులకు ప్రకాశం జిల్లా పరిధి వరకు కేటాయించారు. దీంతో అంతవరకు మాత్రమే మరమ్మతులు చేపట్టారు. బాపట్ల జిల్లా పరిధిలోని రోడ్డును పూర్తిగా గాలికి వదిలివేశారు. దీంతో బాపట్ల జిల్లా పరిధిలోని సుమారు 5 కి.మీ దూరంలోని రోడ్డు పూర్తిగా శిథిలమై కొన్ని చోట్ల తారు రోడ్డు ఆనవాళ్లు కూడా కోల్పోయింది. దీంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పూర్తిగా దెబ్బతిని గోతులమయం కావడంతో అద్దంకి నుంచి తిమ్మాయపాలెం, రామాయపాలెం, మారెళ్ల మీదుగా మక్కెనవారిపాలెం నడిపే బస్సును రూటు మార్చి శంకరాపురం మీదుగా నడుపుతున్నారు. ఇటీవల మంత్రి రవికుమార్ రామాయపాలెం పర్యటనకు వెళ్లినప్పుడు గ్రామస్థులు రోడ్డు దుస్థితిని వివరించారు. వెంటనే పొదిలి డీఈతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే రోడ్డు మరమ్మతులకు అంచనాలు తయారు చేయాలని కోరారు.

వైసీపీ నేత బరితెగింపు

● రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డు పీకివేత
● ప్రభుత్వ భూముల్లో మొక్కలు నాటిన నాయకుడు

తర్లుపాడు, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కలుజువ్వలపాడు జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో బరితెగించి రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును తొలగించి మొక్కలు నాటాడు. ప్రభుత్వ భూమి హాంఫట్ శీర్షికతో ఈనెల 19న ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి 20న జిల్లా అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈమేరకు సర్వే నెంబర్ 132-3లో 1.55ఎకరాలు, 129-11లో 52 సెంట్ల ప్రభుత్వ భూమిగా సర్వే చేసి గుర్తించి మంగళవారం రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. దానిని లెక్కచేయని వైసీపీ నేత బోర్డును పీకేసి బుధవారం జామాయిల్ మొక్కలను సాగు చేశారు. పలువురు గ్రామస్థులు అడ్డుకొనగా వారిని భయభ్రాంతులకు గురిచేయడంలో వారు వెనుతిరిగి వెళ్లారు. ప్రభుత్వ భూమిలో మొక్కలు నాటుతున్న విషయాన్ని గ్రామస్థులు తహసీల్దార్ కేకే కిషోర్ కుమార్, వీఆర్వో షరీఫ్‌కు సమాచారం ఇచ్చారు. దాంతో ఆ భూమిని పరిశీలించగా అప్పటికే మొక్కలు నాటినట్లు గుర్తించారు. రెవెన్యూ అధికారులు మౌనంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారీ స్థాయిలో ముడుపులు తీసుకుని రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. 2.7ఎకరాలను వైసీపీ నేత రూ.కోటికి ఓ ప్రభుత్వ బ్యాంకు ఉద్యోగికి విక్రయించి సొమ్ము చేసుకున్నారు. అనంతరం బ్యాంకు ఉద్యోగితో జామాయిల్ మొక్కలు నాటించారు. వైసీపీ ప్రభుత్వంలో వందలాది ఎకరాలు ఆక్రమించుకున్న ఆ నాయకుల ఆగడాలు ప్రస్తుత ప్రభుత్వంలో యథేచ్ఛగా సాగుతున్నాయని ప్రజలు అంటున్నారు. ఇప్పటికీ రెవెన్యూ అధికారుల అండదండలు వైసీపీ నాయకులు ఉండడంతో ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ భూమిలో మొక్కలు నాటిన నాయకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



ప్రభుత్వ భూమిలో సాగు చేసిన మొక్కలు

మొక్కలను పీకివేపిస్తా

కలుజువ్వలపాడు ఇలాకాలో ప్రభుత్వ భూమిలో జామాయిల్ మొక్కలు నాటిన మాట వాస్తవమే. గురువారం వెళ్లి ప్రభుత్వ భూమిని పరిశీలించగా జామాయిల్ మొక్కలు నాటి ఉన్నాయి. వేసిన మొక్కలను శుక్రవారం పీకేసి మరలా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తాం.

- కేకే కిశోర్ కుమార్, తహసీల్దార్



శింగరకొండపాలెం సమీపంలో అద్దంకి కొండ వద్ద స్థలాల కేటాయింపు హద్దులు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, టౌన్‌సర్వేయర్ శ్రీనివాసరావు

మినీ బైపాస్ నిర్మాణంపై కసరత్తు

● కాలువ కట్టలపై నివాసం ఉండే పేదలకు స్థలాల కేటాయింపునకు కసరత్తు

అద్దంకి, జూలై24(ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో మినీ బైపాస్ రోడ్డు నిర్మాణానికి కసరత్తు వేగవంతమైంది. రోడ్డు నిర్మాణానికి కాలువకట్టలపై ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలే ప్రధాన అడ్డంకిగా మారాయి. దీంతో ఆయా కుటుంబాలకు ఇళ్లస్థలాల కేటాయింపు పనులు ప్రారంభమయ్యాయి. సుమారు 100 కుటుంబాలు ఉండగా ఇప్పటికే బొమ్మనంపాడు రోడ్డులోని లే-అవుట్‌లో 36 మందికి గతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఉండడంతో మిగిలిన సుమారు 70 మందికి శింగరకొండపాలెం సమీపంలో అద్దంకికొండ వద్ద 3 ఎకరాల భూమిని కేటాయించారు. ఇప్పటికే ఆ ప్రాంతం మొత్తం ఎక్స్‌కవేటర్లు ఏర్పాటు చేసి చదును చేశారు. గురువారం స్థలం చుట్టూ హద్దులు నిర్ధారించారు. శుక్రవారం నుంచి ప్లాట్ల విభజన చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర తెలిపారు. హద్దురాళ్ల ఏర్పాటు పనులను కమిషనర్ రవీంద్ర, పట్టణ సర్వేయర్ శ్రీనివాసరావు, టీపీవో లక్ష్మీ తదితరులు పరిశీలించారు. రోడ్లు, బోర్లు ఏర్పాటు, విద్యుత్ వసతి తదితర మౌలిక వసతుల కల్పన పనులు వేగవంతంగా పూర్తి చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇప్పటికే రేణింగవరం రోడ్డు నుంచి నామ్ రోడ్డు వరకు అద్దంకి మేజర్ కాలువ రెండు కట్టలను సీసీ రోడ్లుగా మార్చడం, సైడ్ డ్రైన్ల నిర్మాణం తదితర పనులకు రూ.15 కోట్లు మంజూరు కాగా, టెండర్లు పిలిచేందుకు రంగంసిద్ధం చేస్తున్నారు. దీంతో త్వరలో మినీ బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం కానున్నాయి.



ఆర్టీసీ బస్టాండ్‌లో ఖాళీగా ఉన్న పోలీస్ ఔట్‌పోస్ట్

ఆర్టీసీ పోలీస్ ఔట్‌పోస్ట్‌లో ఆలకించే వారేరీ ?

● బ్యాగు మారిపోవడంతో ఇబ్బందిపడిన ప్రయాణికుడు

ఒంగోలు కార్పొరేషన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన పోలీస్ ఔట్‌పోస్ట్‌లో ప్రయాణికుల గోడు ఆలకించేవారు కరువయ్యారు. ప్రయాణ సమయంలో ఇబ్బందులు ఎదురైనపుడు సహకారం అందించాల్సిన పోలీసులు ఔట్‌పోస్‌లో సమాధానం చెప్పడం లేదని బాధితులు తెలిపారు. గురువారం గుంటూరు నుంచి ఒంగోలుకు వచ్చిన ఓ ప్రయాణికుడు బస్సు దిగే సమయంలో తన బ్యాగు వేరే ప్రయాణికుడు తీసుకెళ్ళగా, అతని బ్యాగు వదిలేసి వెళ్ళారు. అయితే ఆ బ్యాగు తనది కాదని, తనలాగే బ్యాగు మరిచిపోయే వ్యక్తి ఇబ్బంది పడకూడదని పోలీసులు స్వాధీనం చేసుకోవాలని కోరారు. అయితే తనను సుమారు గంటసేపు ఎవరూ పట్టించుకోలేదని బాధిత ప్రయాణికుడు వాపోయారు. దీంతో ఆర్టీసీ ట్రాఫిక్ పోలీసులను సంప్రదించగా, ఆ పని తమది కాదని, ఔట్‌పోస్ట్ వారే చూసుకోవాలని సమాధానమిచ్చారు. దీంతో చేసేదేమి లేక ఆర్టీసీ కంట్రోల్ రూమ్ అధికారులను సంప్రదించగా, తమకు సంబంధం లేదని, నువ్వే తీసుకెళ్ళమని సమాధానం ఇవ్వడంతో బిక్కమొహం వేసిన బాధితుడు చేసేదేమి లేక బ్యాగుతో ఇంటిబాట పట్టారు.

ఎయిడెడ్‌లో దోపిడీ

అర్హత లేని వారికి ప్రభుత్వ రాయితీలు
ప్రభుత్వ ఖజానాకు కన్నం
ఒకే డైస్‌కోడ్‌తో మోసం
ఉన్నతాధికారుల దృష్టికి వ్యవహారం

ఒంగోలు విద్య, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కొన్ని ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలల్లో దోపిడీ ఎక్కువైంది. అర్హత లేని విద్యార్థులకు కూడా ప్రభుత్వం ఇచ్చే రాయితీలను వర్తింపజేస్తూ యాజమాన్యాలు ఖజానాకు కన్నం వేస్తున్నారు. పాఠశాలకు ఒకే డైస్ కోడ్‌తో మోసం చేస్తున్నారు. జిల్లాలోని సుమారు 15 పాఠశాలల్లో ఈ దందా ఏళ్లతరబడి యథేచ్ఛగా సాగుతుంది. ఈ పాఠశాలల వైపు కన్నెత్తి చూసేందుకు క్షేత్రస్థాయిలోని అధికారులు జంకుతున్నారు. జిల్లాలోని ఒక ఎయిడెడ్ పాఠశాల విషయంలో హైకోర్టుకు హాజరయ్యేందుకు వచ్చిన పాఠశాల విద్య డైరెక్టర్ దృష్టికి ఈ వ్యవహారం రావడంతో ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అధికారుల ఉదాసీనతను అలుసుగా తీసుకున్న కొన్ని ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలు యథేచ్ఛగా దోపిడీని కొనసాగిస్తున్నారు. అధికారులెవ్వరు వారి జోలికి పోయేందుకు సాహసించడం లేదు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు విద్యాబుద్ధులు నేర్పేందుకు సేవాతత్పరతతో కొన్ని యాజమాన్యాలు ముందుకు వచ్చి పాఠశాలలను ప్రారంభించాయి. తర్వాత వాటికి ప్రభుత్వం గ్రాంటు ఇన్ ఎయిడెడ్ ఇచ్చి టీచర్లకు జీతాలు చెల్లించడంతోపాటు పాఠశాలల నిర్వహణకు నిధులు ఇచ్చేది. కాలక్రమేణ సేవాలక్ష్యంతో ప్రారంభమైన పాఠశాలలు కొందరు స్వార్థపరులైన యాజమాన్యాల నిర్వాకంతో వ్యాపార సంస్థలుగా మారిపోయాయి. ధనార్జనకు ఎయిడెడ్‌లు ఒక ఆయుధంగా మారాయి.

ఒకే డైస్ కోడ్‌తో మోసం

కొన్ని ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలు ఒకే డైస్‌కోడ్‌తో మోసానికి పాల్పడుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రత్యేక గుర్తింపునకు ప్రభుత్వం డైస్‌కోడ్‌ను కేటాయిస్తుంది. ఎయిడెడ్ పాఠశాలలను తెలుగు మీడియంలో నిర్వహించుకునేందుకు ప్రభుత్వం మొదట డైస్‌కోడ్‌ను కేటాయించింది. అయితే కాలక్రమేణా తెలుగు మీడియం పాఠశాలలకు ఆదరణ తగ్గుతుండటంతో వాటి ఆవరణలోనే ఇంగ్లీషు మీడియం ప్రారంభించి విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయడం ప్రారంభించారు. నిబంధనల ప్రకారం ఇంగ్లీషు మీడియంకు ప్రత్యేక డైస్ కోడ్ తీసుకోవాల్సి ఉండగా అవేమీ లేకుండా పాత డైస్ కోడ్‌తోనే పాఠశాలలు నిర్వహిస్తూ వ్యాపారం చేస్తున్నారు.

అనర్హులకు ప్రభుత్వ రాయితీలు

పాఠశాలల్లో అనర్హులైన విద్యార్థులకు కూడా ప్రభుత్వ రాయితీలు వర్తింపజేస్తూ ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్నారు. ఉదాహరణకు ఎయిడెడ్ యూపీ స్కూళ్ళకు 1 నుంచి 7వతరగతి వరకు మాత్రమే ప్రభుత్వ గుర్తింపు, గ్రాంటు ఇన్ ఎయిడెడ్ ఉంటుంది. అయితే ఆ పాఠశాలల్లో అన్ ఎయిడెడ్ సెక్షన్లుగా 8, 9, 10 తరగతులు నిర్వహిస్తూ ఆ విద్యార్థులకు ఎయిడెడ్ సెక్షన్లతో సమానంగా వారానికి మధ్యాహ్న భోజనం, విద్యా కిట్లు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, బూట్లు, సాక్సులు ఇస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో కూడా అవకతవకలు, అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఇంగ్లీషు మీడియం విద్యార్థులను కూడా ఎయిడెడ్ సెక్షన్లలో పేర్లు నమోదు చేసి తమకు అదనంగా టీచర్ పోస్టులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

పాఠశాల విద్య డైరెక్టర్ ఆగ్రహం

జిల్లాలోని కొన్ని ఎయిడెడ్ పాఠశాలల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై పాఠశాల విద్యా డైరెక్టర్ విజయరామరాజు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. జిల్లాలోని ఒక ఎయిడెడ్ పాఠశాల యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టుకు హాజరయ్యేందుకు డైరెక్టర్ వచ్చారు. ఆ సమయంలో జిల్లాలోని కొన్ని ఎయిడెడ్ పాఠశాలల్లో జరుగుతున్న అవినీతి భాగోతం ఆయన దృష్టికి వచ్చింది. దీంతో అక్కడే ఉన్న పశ్చిమ ప్రాంత ఎంఈవో ఒకరిని మీరు ఎయిడెడ్ పాఠశాలను విజిట్ చేస్తున్నారా.. తనిఖీలు నిర్వహిస్తున్నారా? అంటూ ప్రశ్నించినట్లు తెలిసింది.

ఆ ఎంఈవో నీళ్ళు నమలడంతో డైరెక్టర్ మండిపడ్డారు. దీంతో ఆ ఎంఈవో కొందరు యాజమాన్యాలు తమను పాఠశాలల్లోకి రానివ్వరని, వారు చెప్పిన వివరాలు రాసుకొని వస్తామని చెప్పడంతో డైరెక్టర్ ఆశ్చర్యపోయినట్లు తెలిసింది. వెంటనే అన్ని పాఠశాలలను తనిఖీ చేయాలని ఉన్నతాధికారులన ఆయన ఆదేశించారు. ఆర్‌జేడీలను కూడా పాఠశాలలను తనిఖీ చేసి అవకతవకలను అరికట్టాలని డైరెక్టర్ ఆదేశించారు.

27న ఎయిడెడ్ పోస్టుకు పరీక్ష

ఒంగోలు విద్య, జూలై 24 (ఆంధ్రజ్యోతి): బల్లికురవ మండలం వల్లాపల్లిలోని సీఏ అప్పర్ ప్రైమరీ ఎయిడెడ్ పాఠశాలలో ఖాళీగా ఉన్న సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టు భర్తీ చేసేందుకు ఈనెల 27న పరీక్ష జరుగుతుందని డీఈవో కిరణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టును భర్తీ చేసేందుకు పాఠశాల విద్యా డైరెక్టర్ అనుమతి ఇచ్చారు. ఈక్రమంలో దరఖాస్తులు ఆహ్వానించి అభ్యర్థులకు పరీక్ష నిర్వహిస్తున్నారు. నర్సరావుపేటలోని నర్సరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలోని బ్లాక్4లో రెండుసెషన్లలో పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 9.30నుంచి 11.30 వరకు, మధ్యాహ్నం 2నుంచి 4 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు హాల్ టిక్కెట్‌తో పాట ప్రభుత్వ గుర్తింపు కార్డుతో పరీక్షా కేంద్రానికి గంటముందుగా చేరుకోవాలన్నారు.

ఒంగోలులో ఆటో మ్యూటేషన్ అమలు

● కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు కార్పొరేషన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగర పరిధిలో ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు మ్యూటేషన్ విధానం ఆగస్టు 1వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొస్తుందని కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధానం ద్వారా పట్టణ ప్రాంతంలో భూములు, భవనాలు రిజిస్ట్రేషన్ అనంతరం ఆస్తి వివరాలు ఆటోమేటిక్‌గా సంబంధిత మునిసిపల్ కార్పొరేషన్ రికార్డులలో పేరు మార్పు అవుతాయని పేర్కొన్నారు. మునిసిపల్ శాఖ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ సమన్వయంతో ఈ విధానం అమలు కానుందని తెలిపారు. దీనివల్ల రిజిస్ట్రేషన్ తర్వాత ఆస్తిని మునిసిపల్ రికార్డుల్లో వేరుగా నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉండదన్నారు. ఆస్తి వివరాలు, పన్నుల నమోదు ఆటోమేటిక్‌గా చేరుతాయని తెలిపారు. పౌరులకు సమయం ఆదాతోపాటు అవినీతి రహిత సేవలు లభిస్తాయని, డిజిటల్ డేటా ఆధారంగా పారదర్శకతతో కూడిన సేవలు అందుబాటులో ఉంటాయిన కమిషనర్ పేర్కొన్నారు. పాత ఇంటి నెంబర్, ఆస్తి పన్ను, చెల్లించిన రశీదు, మార్పులు మ్యూటేషన్ లబ్ధి చేకూరుతుందని, ప్రజల తమ ఇంటి అసెస్‌మెంట్ వివరాలను సబ్‌రిజిస్ట్రార్ వారికి సరైన విధంగా అందించాలని ఆయన కోరారు.

17,18 తేదీల్లో రాష్ట్ర మహాసభలు

ఒంగోలు కలెక్టరేట్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఏపీ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర ఏడవ మహాసభలు ఒంగోలులో వచ్చేనెల 17,18 తేదీల్లో జరుగుతాయని సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి తెలిపారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీ.ఆంజనేయులు అధ్యక్షతన సమావేశం జరిగింది. ముందుగా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఒంగోలులో రెండు రోజుల పాటు జరిగే మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తోట తిరుపతిరావు, పూసపాటి వెంకట్రావు, బుర్రి అంజనేయులు, కె.జయరాం పాల్గొన్నారు.

మహిళపై ఎంపీడీవో లైంగిక వేధింపులు

● పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు , కేసు నమోదు

తర్లుపాడు, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : తర్లుపాడు ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న మహిళపై తర్లుపాడు ఎంపీడీవో ఎంకే చక్రపాణి ప్రసాద్ లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. బుధవారం సాయంత్రం మహిళను తన చాంబర్‌లోకి పిలుచుకుని బాత్‌రూమ్ శుభ్రంగా క్లీన్ చేయాలని చెప్పాడు. ఆమె క్లీన్ చేస్తుండగా ఎంపీడీవో బాత్‌రూమ్‌లోకి వెళ్లి ఆ మహిళను చేయి పట్టుకుని బలవంతం చేసేందుకు యత్నించాడు. దీంతో ఆ మహిళ పెనుగులాడి అతడిబారి నుంచి కేకలు వేస్తూ బయటకు వచ్చింది. కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు అక్కడికి చేరడంతో ఆ మహిళ బోరున విలపిస్తూ వారికి చెప్పింది. గతంలో కూడా ఎంపీడీవో తన చాంబర్‌లో పని ఉందని పిలిపించుకుని చేయిపట్టుకొని బలవంతం చేయబోయినట్లు ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. కాగా ఎంపీడీవో వెంటనే రెండు రోజులపాటు సెలవు చీటీ రాసి ఈవోఆర్డీ సుకుమార్‌కు వాట్సాప్ చేసి వెళ్లిపోయారు. ఎంపీడీవో లైంగిక వేధింపులకు పాల్పడడంతో మహిళ గురువారం సాయంత్రం తర్లుపాడు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ బ్రహ్మానాయుడుకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ విచారణ చేసి అనంతరం ఎంపీడీవోపై లైంగిక వేధంపుల కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పొగాకు నిల్వలను పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం

ఆర్‌డీవో చంద్రశేఖర్ నాయుడు

పంగులూరు, జూలై 24(ఆంధ్రజ్యోతి): రైతుల వద్ద నిల్వ ఉన్న నల్లబర్లీ పొగాకును పూర్తిగా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చీరాల ఆర్‌డీవో చంద్రశేఖర్ నాయుడు అన్నారు. మండలంలోని తూర్పుకొప్పెర పాడులోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఆర్‌డీవో చంద్రశేఖరనాయుడు గురువారం సాయంత్రం పరిశీ లించి సిబ్బందితో మాట్లాడారు. అనంతరం పంగులూ రు రెవెన్యూ కార్యాలయ సిబ్బందితో సమావేశమ య్యారు. పొగాకు కొనుగోళ్ల విషయమై స్థానిక విలే కర్లతో మాట్లాడారు. నల్లబర్లీ కొనుగోళ్ల విషయంలో రైతులు, అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో కొనుగోళ్లు చేపడతామన్నారు. తూర్పు కొప్పెరపాడులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద గోడౌన్ మూడురోజులకే నిండిందన్నారు. దీంతో శుక్రవారం నుంచి కొనుగోలు కేంద్రాన్ని అద్దంకి మార్కెట్ యార్డ్‌కు మార్చుతున్నట్లు ఆర్డీవో తెలిపారు. రైతులు తాము తరలించే పొగాకు బేళ్లకు సంబంధించి రవాణా ఖర్చులు చెల్లించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా నల్లబర్లీ పొగాకు మొత్తం ప్రభుత్వం తప్పక కొనుగోలు చేస్తుందన్నారు. అనంతరం జాతీయ రహదారి పక్కన ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను ఆర్‌డీవో చంద్రశేఖరనాయుడు పరిశీలించారు. ప్రభుత్వ భూమి ఉన్నచోట తగు సమాచారంతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ సింగారావును ఆదేశించారు. కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసరావు, ఆర్.ఐ.శ్వేత, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, వీఆర్‌వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


చినగంజాంలో పొగాకు నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

ఇంకొల్లు : రైతులు వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకును వేగంగా కొనుగోలు చేయాలని చీరాల ఆర్డీవో చంద్రశేఖరనాయుడు అధికారులను ఆదేశించారు. ఇంకొల్లు మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న పొగాకు కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. చివరి ఆకు వరకు పొగాకును పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలన్నారు. కొనుగోళ్లలో జాప్యం లేకుండా వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటివరకు 32.5 టన్నుల పొగాకును కొనుగోలు చేశామన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందనవసరం లేదన్నారు. ఆయన వెంట తహసీల్దారు శ్రీనివాస్, ఏవో మీరమ్మ, పీఏసీఎస్ సిబ్బంది ఉన్నారు.


పొగాకు గోడౌన్‌ను పరిశీలిస్తున్న ఆర్‌డీవో చంద్రశేఖర్‌నాయుడు

పొగాకు కొనుగోలు కేంద్రం పరిశీలన

చినగంజాం : చినగంజాంలోని పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్‌లో నిర్వహిస్తున్న నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్నా, మార్క్‌ఫెడ్ జిల్లా డీ.ఎం. కరుణశ్రీలు గురువారం ఆకస్మికంగా సందర్శించి, పొగాకు కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. తగిన నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం పరిశీలించి కొనుగోళ్లు సజావుగా జరిగేట్లు చూడాలని సిబ్బందిని ఆదేశించారు. తేమ శాతం 18-20 మధ్య ఉండాలని, పైఆకు, మధ్యస్థ ఆకులు గ్రేడ్ చేయాలని సూచించారు. 20 క్వింటాళ్ల లోపు ఉన్న చిన్న, సన్న కారు రైతుల ఉత్పత్తులను ముందుగా కొనుగోలు చేయాలన్నారు. మండలంలో ఇప్పటి వరకు 49 మంది రైతుల దగ్గర 900 క్వింటాల పొగాకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల వద్ద ఉన్న చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామన్నారు. రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, మార్క్‌ఫెడ్ మేనేజర్ వెంకట్, ఏవో ఆర్.చంద్రశేఖర్, చింతగుంపల్లె పీఏసీఎస్ సీఈవో శేఖర్, టీడీపీ నాయకులు కొండ్రగుంట శ్రీహరి, కొనుగోలు కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

ఓటర్ల జాబితాల పరిశీలనకు సహకరించాలి

● రాజకీయ పార్టీ నేతల సమావేశంలో ఆర్‌డీవో చంద్రశేఖరనాయుడు

చీరాల, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు జరుగుతున్న ఓట్లు పరిశీలన ప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులు సహకరించాలని ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు పేర్కొన్నారు. గురువారం తహసీల్దార్ గోపీకృష్ణ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నియో జకవర్గంలో ఇప్పటి వరకు 218 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వివరించారు. అయితే ప్రతి బూత్‌లో 1200కుపైగా ఓట్లు ఉన్నట్లయితే అదనంగా మరో కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు ఉన్నట్లు వివరించారు. వీటిపై వారి నుండి అభ్యంతరాలు సేకరించారు. మరో రెండు లేక మూడు రోజుల్లో ప్రక్రియ పూర్తి చేసి ఎలక్షన్ కమిషన్‌కు పంపనున్నట్లు చెప్పారు.

సామాజిక తనిఖీలపై అవగాహన ర్యాలీ

బల్లికురవ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా రోజు వారీ కూలీలకు ఉపాధి అందుతున్న విధానంపై మండలంలోని కొణిదెన గ్రామాలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గురువారం గ్రామంలో జరుగుతున్న సామాజిక తనిఖీపై ప్రజలకు అర్థం అయ్యేలా అవగాహన చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధి ఆడిట్ డీఆర్పీ విజయభాస్కర్ మాట్లాడుతూ ఉపాధి శ్రామికులకు ఉపాధి హామీ పథకం హక్కులు, రాజీలేని అంశాలను ఎంపిక చేసిన పనులు సామాజిక తనిఖీ గురించి వివరిస్తున్నామన్నారు. ఈ ర్యాలీలో ఎంపీపీ శ్రీలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా పారిశుధ్య కార్యక్రమాలు


బల్లికురవ బస్టాండ్ కూడలిలోని వ్యర్థాలను తొలగిస్తున్న కూలీలు

బల్లికురవ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలను శరవేగంగా చేపడుతున్నామని ఎంపీడీవో కుసుమకుమారి తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రోడ్ల వెంబడి ఉన్న వ్యర్థాలను తొలగించి గ్రామానికి దూరంగా పడవేస్తున్నామన్నారు. అలానే చెత్తసంపద కేంద్రాలకు వ్యర్థాలను తరలించాలని ఆదేశాలు ఇచ్చామ న్నారు. బల్లికురవ చెన్నుపల్లి రోడ్డులోని వ్యర్థాలను ఎంపీడీవో పరిశీలించి తక్షణమే చెత్తను తొలగించాలని పంచాయితీ కార్యదర్శిని కోరారు. బస్టాండ్ కూడలిలో కుండీలలో ఉన్న వ్యర్థాలను కార్మికులతో తీసి వేయించారు. ఎవరైన రోడ్లపై చెత్తవేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉపాధి పనుల నిర్వహణపై విచారణ

పంగులూరు, జూలై 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పు తక్కెళ్లపాడు గ్రామంలో నిర్వహించిన ఉపాధిహామీ పనులపై బాపట్ల ఏపీడీ సువార్త గురువారం క్షేత్రస్థాయిలో విచారించారు. ఉపాధిపనులకు సంబంధించి హాజరు విషయంతో పాటు చెల్లింపులపై ఏపీడీ రికార్డులు పరిశీలించారు. ఇందుకు సంబంధించి ఫిర్యాదుదారులు, సదరు సిబ్బందిని విచారించారు. విచారణకు సంబంధించిన అంశాలపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో సంతోషం, ఎఫ్ఏ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మంత్రి, ఎమ్మెల్యే పర్యటన

పర్చూరు, జూలై 24(ఆంధ్రజ్యోతి) : పర్చూరు మండలంలో శుక్రవారం రాష్ట్రఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పనులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావులకేశవ్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివ రావులు పర్యటించనున్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాగులపాలెం గ్రామాల్లో పర్యటిస్తారని టీడీపీ పర్చూరు మండల అధ్యక్షులు షేక్ షంషుద్దీన్ తెలిపారు. పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారు ప్రారంభిస్తారన్నారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై పర్యటను విజయవంతం చేయాలని కోరారు.

టౌన్‌హాల్ నిర్మాణానికి స్థలం పరిశీలన

అద్దంకి,జూలై24(ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో ఎట్టకేలకు టౌన్‌హాల్ నిర్మాణానికి అడుగులు ముందుకు పడుతున్నాయి. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజ్ఞప్తి మేరకు ఆదాని కంపెనీ సహకారంతో సుమారు రూ.3.5 కోట్లతో భవానిసెంటర్‌లోని పాత రీడింగ్ రూమ్ స్థలంలో టౌన్ హాల్ నిర్మాణా నికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే ఆదానీ కంపెనీ ప్రతినిధులు స్థలాన్ని పరిశీలించారు. సుమారు 17 సెంట్ల స్థలంలో టౌన్‌హాల్ నిర్మాణం చేయనున్నారు. దీంతో ఇప్పటి వరకు నిరుపయోగంగా ఉన్న పాత రీడింగ్ స్థలం వినియోగం లోకి రావడంతో పాటు పలు రకాల కార్యక్రమాలకు టౌన్‌హాల్ అందుబాటులోకి రానుంది. ప్రధానంగా పౌరాణిక కళా కారులకు పుట్టినిల్లుగా ఉన్న అద్దంకిలో ప్రదర్శన లకు సరైన వేదిక లేక ఇబ్బంది పడుతున్నారు. అదేసమయంలో స్వచ్ఛంద సంస్థలు, సేవాసంస్థలు, సాంస్కృతిక సంస్థలు కూడా కార్యక్రమాలు ఏదో ఒక ప్రాంతంలో నిర్వహిం చుకోవాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో టౌన్‌హాల్ నిర్మాణం పై మంత్రి రవికుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. ఆదానీ కంపెనీ చేపట్టే సేవా కార్య క్రమాలలో బాగంగా టౌన్‌హాల్ నిర్మాణం చేపట్టనున్నారు.


టౌన్‌హాల్ నిర్మించనున్న స్థలం ఇదే

నవయుగ వైతాళికుడు గుర్రం జాషువా

అద్దంకిటౌన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తన రచనల ద్వారా నాటి సమాజంలోని ఛాందస వాదంపై సామాజిక రుగ్మతలపై పోరాటం చేసిన మహాకవి, నవయుగ వైతాళికుడు గుర్రం జాషువా అని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో గుర్రం జాషువా 54వ వర్ధంతి సందర్భంగా కొత్త పసుమర్తి పాలెంలోని గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ల ర్పించారు. ఈ సందర్భంగా జాషువా రచనలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బాచిన శివధర పూర్ణచంద్రరావు, అలహరి హరిప్రసాద్, జాషువా కళాపీఠం అధ్యక్షుడు పీసీహెచ్ కోటయ్య, చప్పిడి వీరయ్య, దేవపాలన, చంద్రమౌళి, లేవి ప్రసాద్, శ్రీనివాసరావు, లక్ష్మరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


జాషువా విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సభ్యులు

46 మందికి ఉద్యోగావకాశాలు



మాట్లాడుతున్న ప్రణయ్

ఇంకొల్లు, జూలై 24, (ఆంధ్ర జ్యోతి) : జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ మారుతీ ఐటీఐ కళాశాల సంయుక్తంగా గురువారం నిర్వహించిన జాబ్‌మేళాలో 46 మంది అభ్యర్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆ సంస్థ అధికారి పి.ప్రణయ్ తెలిపారు. మరో 17 మందిని షార్ట్‌లిస్టులో ఉంచినట్లు తెలిపారు. మొత్తం 184 మంది అభ్యర్థులు ఉద్యోగాలు పొందడానికి హాజరుకాగా ఎలక్ట్రోసర్క్యూట్ సిస్టమ్స్, స్కిల్‌క్రాఫ్ట్, గుంటూరు హెటిరో ల్యాబ్స్, ఆర్ఎస్‌బీ ట్రాన్స్‌మిషన్, యాక్సిస్‌బ్యాంకు, బ్రహ్మసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, హీరో మోటర్స్ ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకున్నట్లు ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ కారుమూడి శ్రీనివాస రావు తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, వివిధ కంపెనీల ప్రతినిధులు, ఐటీఐ సిబ్బంది రాఘవరావు, సుధాకర్ పాల్గొన్నారు.

గనులలో భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

బల్లికురవ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): గ్రానైట్ క్వారీలలో పనులు చేసే సమ యంలో అప్రమత్తంగా ఉండాలని మైన్స్ అండ్ సేఫ్టీ డిప్యూటీ డెరెక్టర్ జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. గురువారం బల్లికురవ మండలం వీర్లకొండ వద్ద శ్రీశ్రీనివాస, కొణిదెన గ్రామంలోని సాయిశ్రీనివాస, సంతమాగులూరు మండలం గురిజేపల్లిలోని ముంజునాథ గ్రానైట్ క్వారీలను డీఎంఎస్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా క్వారీలలో రికార్డులను తనిఖీలు చేశారు. అనంతరం కార్మికులు పనులు చేసే క్వారీ ప్రదేశాలను పరిశీలించారు. ఈసందర్భంగా అయన మాట్లా డుతు కార్మికుల భద్రతకు యజమానులు చర్యలు చేపట్టాలన్నారు. కార్మికులకు ఏటా వైద్యపరీక్షలు చేయించాలన్నారు. అలానే పనులు నిర్వహించే సమయంలో పనుల వద్ద ఫస్ట్‌క్లాస్ మేనేజర్ మేనేజర్ అందుబాటులో ఉండాలన్నారు. బ్లాస్టింగ్‌లను నిర్ణిత సమయాల్లో మాత్రమే చేయాలన్నారు. క్వారీలలో దుమ్ము లేకుండా ప్రతి రోజు నీటిని చల్లించాలన్నారు. పనుల వద్దకు వెళ్లే రోడ్డును సక్రమంగా ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఉండాలన్నారు. ఈ తనిఖీలో క్వారీల మేనేజర్లు పాల్గొన్నారు.

దాతల తోడ్పాటును అందిపుచ్చుకోవాలి


నోటుపుస్తకాలను అందజేస్తున్న దాతలు

పంగులూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు దాతలు అందిస్తున్న తోడ్పాటును అంది పుచ్చుకొని ఉన్నతంగా ఎదగాలని నూజెళ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం జే.వెంకట్రావు అన్నారు. మండలంలోని నూజెళ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయిని చిన్నం విజయలక్ష్మి, బదిలీపై వెళ్లిన కేమా శ్రీనివాసరావు, నరసింహమూర్తి, శ్యాంసుందర్‌తో పాటు కైలాసబాబు, మనోరమ, శ్రావణిలు రూ.8 వేల విలువైన పలు పుస్తకాలను సమకూర్చారు. దాతలు సమకూర్చిన నోట్ పుస్తకాలు, తెలుగు, ఇంగ్లీష్ కాపీరైట్ పుస్తకాలను గురువారం పాఠశాల విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంట్యాల అరుణ, ఎస్ఎంసీ చైర్మన్ మద్దినేని శోభ, ఉపాధ్యాయులు కేమా వీరాంజనేయులు, ఏడుకొండలు, బత్తుల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన

సంతమాగులూరు జులై 24 (ఆంధ్రజ్యోతి) : నేడు శుక్రవారం మండలంలోని మక్కెన వారి పాలెం గ్రామంలో జరిగే సుపరిపాలన తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొంటారని తెలుగుదేశం పార్టీ నాయకులు మక్కెన జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9:30 గంటలకు కొమ్మాలపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బాల బాలికలకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేస్తారన్నారు. అనంతరం మక్కెన వారి పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల బాలికలకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేసి , అనంతరం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు పట్ల వివరిస్తారని ఆయన తెలిపారు.

చిన్న చిన్న సమస్యలను పెండింగ్‌లో చూపవద్దు

అద్దంకిటౌన్, జూలై 24(ఆంధ్రజ్యోతి): గ్రామాలల్లో చిన్న చిన్న సమస్యలను కూడా రోజుల తరబడి పెండింగ్‌లో పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని ఎంపీడీవో సింగయ్య సచివాలయం సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని వేలమూరిపాడు గ్రామం లో ఆయన పర్యటించారు. ఈ సందర్భం గా గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించారు. క్లాప్ మిత్రలకు గౌరవ వేతనం చెల్లించడంలో జాప్యాన్ని గుర్తించి వెంటనే చెల్లించాలని ఆదేశించారు. గ్రామంలో కొత్త వీధిలైట్లు బిగించకుండా పెండింగ్‌లో పెట్టడం ఏమిటని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. వారం రోజుల్లో పూర్తిచేయాలన్నారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, కేంద్రం శుభ్రంగా ఉండడం పట్ల సిబ్బందిని అభినందించారు. పిల్లల హాజరు శాతాన్ని పరిశీలించారు. 16 మంది చిన్నారులకు 13 మంది ఉన్నారు గ్రామంలో ఉపాధి హమీ పనులు చేపట్టక పోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజు ఉపాధి హమీ పనులు చేయించాలన్నారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ గోపనబోయిన అంజయ్య, పంచాయతీ కార్యదర్శి రామరాజు తదితరులు ఉన్నారు.


అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఆర్టీసీ బస్‌ను ఢీకొన్న టిప్పర్

● ప్రయాణికులకు స్వల్ప గాయాలు

అద్దంకి, జూలై24(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొన్న ఘటన మండలంలోని జార్లపాలెం సమీపంలో గురువారం చోటుచేసుకొంది. విజయవాడ- బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి వద్ద ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులకు స్వల్ప గాయాల య్యాయి. స్థానికుల కథనం మేరకు అద్దంకి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గురువారం ఉదయం ఇంకొల్లు నుంచి అద్దంకి వస్తోంది. అదే సమయంలో జాతీయ రహదారి నిర్మాణానికి గ్రావెల్ అన్‌లోడ్ చేసి అద్దంకి-రేణింగవరం రోడ్డు పైకి వస్తున్న టిప్పర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదం లో బస్ అద్దాలు పగిలి ఐదుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. అనంతరం ప్రయాణికులు అక్కడి నుంచి వెళ్లి పోయారు.


ప్రమాదానికి గురైన బస్సు, టిప్పర్

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పుట్టంరాజు కృషి


దాతలు అందించిన పలకలు, నోట్ పుస్తకాలతో విద్యార్థులు

అద్దంకిటౌన్, జూలై 24(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తమ తల్లిదండ్రుల పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి పుట్టరాజు శ్రీరామచంద్రమూర్తి చేసిన కృషి అభినందనీయమని హెచ్ఎం భీమని వెంకటరత్నం అన్నారు. గురువారం మండలంలోని గోపాలపురం డీపీఈపీ పాఠశాలలోని పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మనుమడు సాయిహర్ష పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు పలకలు, రాతపుస్తకాలు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్రమూర్తి, శైలజ దంపతులను హెచ్‌యం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

శింగరకొండలో దశసహస్ర కదళీఫలార్చన

అద్దంకి, జూలై24 (ఆంధ్రజ్యోతి): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా గురువారం రూ.10 వేల అరటిపండ్లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉభయదాతలు, భక్తులు పెద్దసంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితీ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా గురువారం అద్దంకి పట్టణంలోని పాత బస్టాండ్‌లో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వాసు, తిరుపతిరెడ్డి, పెద్దన్న, రామాంజనేయులు, తన్నీరు సురేష్, కొండ్రగుంట శ్రీనివాసరావు, మంగమూరి సురేష్, సుబ్రహ్మణ్యం, కురిచేటి వెంకటసుబ్బారావు, గార్లపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో ప్రసన్నాంజనేయస్వామి

స్మార్ట్‌మీటర్లపై అపోహలు నమ్మవద్దు

అద్దంకి, జూలై24(ఆంధ్రజ్యోతి): విద్యుత్ స్మార్ట్ మీటర్ల ద్వారా వినియోగాన్ని మించి అధిక బిల్లులు వస్తాయనే అపోహలను వినియోగదారులు నమ్మవద్దని విద్యుత్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు అన్నారు. అద్దంకి డివిజన్ పరిధిలోని పలు గ్రామాలలో ఈఈ మస్తాన్‌రావు స్మార్ట్ మీటర్లను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న మీటర్లు, స్మార్ట్ మీటర్లను పోల్చి వివరించారు. రీడింగ్‌లలో ఎలాంటి మార్పు లేదని తెలిపారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ద్వారా ప్రతి నెల ఖచ్చితమైన తేదీకి ఆటోమాటిక్‌గా బిల్లింగ్ తీసే అవకాశం ఉంటుందన్నారు. స్మార్ట్‌మీటర్లు ఏర్పాటుకు వినియోగదారులు ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని, విద్యుత్ సంస్థలే ఉచితంగా ఏర్పాటు చేస్తాయన్నారు.